ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం జీవరాశులను కాపాడండి




మంగళవారం 31 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 270 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్రంలో మళ్లీ పెరుగుతున్న చలి

### పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్



## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ 60 రాకెట్



మిగతా 2లో..

నెల్లూరు, డిసెంబర్ 30: పీఎస్ఎల్వీ సీ 60 రాకెట్.. నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ సీ 60ని సోమవారం రాత్రి 10 గంటల 15 సెకన్లకు మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి దూసుకు వెళ్లింది. అంతరిక్షంలోనే వ్యోమనౌకలను డాకింగ్, అన్ డాకింగ్ చేయగల సాంకేతిక అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టారు. పీఎస్ఎల్వీ ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమ నౌకలను అంతరిక్షంలోనే ఒకదానితో ఒకటి డాకింగ్ చేయించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. ఈ ప్రయోగం సక్సెస్ అయితే.. ఈ సాంకేతిక కలిగిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన నాలుగో దేశంగా భారత్ నిలవనుంది.

## మద్యం ప్రియులకు కిక్కే.. కిక్కు..

### వైన్స్ షాపులు, బార్ల సమయ వేళల పొడిగింపు!






మిగతా 2లో..

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)** ఈ ఏడాది ముగియబోతోంది. ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ డిసెంబర్ 31న పార్టీతో ఎంజాయ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇక డిసెంబర్ 31న మద్యం ప్రియులకు పండగే.. పండగ. మందు పార్టీ చేసుకునేందుకు ముందుగానే ప్రిపేర్ అవుతుంటారు. కొందరైతే 31 కోసం ముందస్తుగానే మద్యాన్ని కొనుగోలు చేస్తుంటారు. మద్యం షాపులకు ఫుల్లు గిరాకీ. ఈ నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ

## తెలంగాణలో 10మంది ఐపీఎస్ అధికారులు బదిలీ..





మిగతా 2లో..

తెలంగాణలో ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రాష్ట్రంలో 10 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## ఖమ్మం అభివృద్ధిపై మంత్రి తుమ్మల కీలక నిర్ణయాలు



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చరిత్ర సృష్టించారు



**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)**
తెలంగాణ ప్రత్యేక అసెంబ్లీ సమావేశం మ్మొదలైంది. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానాన్ని శాసన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. సభ్యులంతా మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి మన్మోహన్ సింగ్ విశేష సేవలు అందించారని రేవంత్ కొనియాడారు.ఎల్పీజీ, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌తో సరళీకృత విధానాలను తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీపడేలా దేశాన్ని తీర్చిదిద్దారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలోనూ ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్

మిగతా 2లో..

## స్కిల్స్ వర్సిటీ.. అద్భుత ఆలోచన

**స్కిల్స్ వర్సిటీ.. అద్భుత ఆలోచన**

**ఇది తెలంగాణను మరో స్థాయికి తీసుకెళ్తుంది**

**నైపుణ్యాలు, మౌలిక వసతులతోనే ఆర్థికాభివృద్ధి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టుల్లో భాగస్వాములవుతాం**

**సీఎం రేవంత్‌తో మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్ల**

**ఏఐ, క్లౌడ్ రంగాల్లో సహకరించాలన్న సీఎం**


**ఏఐ ప్రాజెక్టులపై ప్రజెంటేషన్ ఇచ్చిన శ్రీధర్‌బాబు**

**సత్య నాదెళ్ల నివాసంలో గంటకుపైగా భేటీ**

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)**
"ప్రస్తుత, భవిష్యత్తు పారిశ్రామిక అవసరాలకు సరిపడా నైపుణ్యాలను సాధించడంపైనే యువత ఉపాధి అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలపైనే ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుంది. అందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆకట్టుకున్నాయి" అని మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల అన్నారు. హైదరాబాద్ వచ్చిన సత్య నాదెళ్లను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌లు ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

సత్య నాదెళ్లతో గంటకు పైగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీతోపాటు నగరంలో 200 ఎకరాల్లో నిర్మించబోయే ఏఐ సిటీ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ సాంకేతికత, ఈ రంగంలో ఉపాధి అవకాశాలపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యం, నగరంలో

మిగతా 2లో..



# ఖమ్మం అభివృద్ధిపై మంత్రి తుమ్మల కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)**

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా నిర్మాణం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 500 ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఏకో పార్క్‌లా అభివృద్ధి చేస్తామని అన్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లాపై రోప్ వే ఏర్పాటు చేస్తామన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన ఉందని చెప్పారు. మున్నేరు వరద గండం లేకుండా రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం చేపట్టామన్నారు. రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తన పదవి కాలంలోనే పూర్తి చేయాలనేది తన కోరిక అని ఉద్ఘాటించారు. ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవేలతో రింగ్ రోడ్ నిర్మాణానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మానికి రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం మారుతుందని అన్నారు. తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళ్లు వస్తాయని తెలిపారు. సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారని చెప్పారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజాదీవెనలతో తనకు సేవ చేసే భాగ్యం దక్కిందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త ఏడాదిలో బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు సినిమా చూపిస్తాం

హైదరాబాద్, డిసెంబర్ 30: కొత్త ఏడాదిలో బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు సినిమా చూపిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కథ క్లైమాక్స్‌కు వచ్చిందన్నారు. సోమవారం సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కొత్త ఏడాది 2025లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్ ఖాయమని జోస్యం చెప్పారు. ఇక కొత్త సంవత్సరంలో హరీష్ రావు కొత్త దారి చూసుకుంటారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కేసులో బెయిల్‌పరై ఉన్న బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి బీసీల గురించి మాట్లాడే హక్కు ఎక్కడదని సూటిగా ప్రశ్నించారు. కవితకు ఏదో ఒక ఇష్యూ కావాలన్నారు.

బీఆర్ఎస్ నాయకులు.. పదేండ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. తెలంగాణను ఆ పార్టీ నేతలు.. ఓ ఏటీఎంలాగా వాడుకొన్నారని ఆరోపించారు. మతి భ్రమించి మాట్లాడుతున్నారంటూ కేటీఆర్‌పై బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025లో అయినా.. కేటీఆర్‌కి మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ దేవుణ్ని కోరుకుంటున్నానన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మాజీ ప్రధాని, ఇటీవలే దివంగతులైన మన్మోహన్ సింగ్ గురించి.. నాలుగు మంచి మాటలు మాట్లాడతారని తాము భావించామన్నారు.

అయితే అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడిన తీరు బాగుందని ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య ప్రశంసించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడంలో నాటి ప్రధానిగా మన్మోహన్ సింగ్ పాత్ర మరవలేనిదన్నారు. ఇక రానున్న సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ఫార్ములా ఈ రేసు కేసుకి కేటీఆర్ ఎందుకు భయపడుతున్నాడంటూ ఆయన సందేం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత హోదా కోసం కేటీఆర్, హరీష్ రావులు పోటీ పడుతున్నారని చెప్పారు.



బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయన్నారు. తెలంగాణ సమస్య అయిపోయిందని.. ఇప్పుడు బీసీ సమస్య ఎత్తుకున్నారంటూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పు పట్టారు. బీసీలకు అన్యాయం చేశారనే ఎన్నికల్లో ఆ పార్టీ నేతలను బీసీలు బొంద పెట్టారన్నారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని బీఆర్ఎస్ అగ్రనేతలను బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. కొత్త సంవత్సర వేడుకలను లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జరుపుకోరని తెలంగాణ ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య వెల్లడించారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం జీవరాశులను కాపాడండి




**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)**

విభిన్న జీవుల మనుగడకు జీవ వైవిధ్యం అత్యంత అవసరం.భూమిపై జీవాల మధ్య భేదాన్నే జీవవైవిధ్యం అంటాం. నేడు మన భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవవైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవనశైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవవైవిధ్యం దెబ్బతింటోంది. ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇదివరకూ ప్రతి ఇంటిలో పిచ్చుకలు ఉండేవి. రాను రానూఅవికనుమరుగైపోతున్నాయి. అందుకే ప్రజలకి ఈ విషయంపై మరింత అవగాహన పెంచడానికి ప్రారంభంలో డిసెంబర్ 29న ప్రతి ఏటా అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం జరిపేవారు. తర్వాత కాలంలో మే 22న అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం జరుపుతున్నారు.సృష్టిలో జీవులు పరస్పరం ఆధారపడి జీవిస్తుంటాయి.

చెరువులో ఉండే కీటకాలను తిని కప్ప జీవిస్తుంది. కప్పను తిని పాము జీవిస్తుంది, పామును గద్ద తింటుంది, గద్ద మరణించాక దాన్ని క్రిములు తిని భూమిలో కలిపేస్తాయి. అది మొక్కలకు ఎరువుగా మారుతుంది. ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం, ఒక వృత్తం. వీటిలో ఏ ఒక్క ప్రాణి అంతరించినా మిగితా అన్నిటి మీద ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం ఉంటుంది,సృష్టిలో గల జీవరాశులలో ఏ ఒక్కటి అధికంగా కాదు, ఏదీ తక్కువ కాదు. అన్ని సమానమే. అన్ని ఒకదాని మీద ఒకటి ఆధారపడి జీవనం సాగిస్తుంటాయి. మనిషి తన ప్రతి అవసరానికి ప్రకృతి మీద ఆధారపడ్డాడు. ప్రకృతి లేనిదే మనిషి జీవితం లేదు. ఇది గమనించిన భారతీయ ఋషులు జీవ వైవిధ్య చక్రం సక్రమంగా సాగేలా, ఎక్కడ మనిషి వాటిలో కల్పించుకునే వీలు లేకుండా మానవ ధర్మాలను చెప్పారు. వ్యవసాయ పద్ధతులే కావచ్చు, జీవన విధానమే కావచ్చు, ఆహారపు అలవాట్లే కావచ్చు, అన్ని ప్రకృతి చక్రానికి లోబడే ఉంటాయి.

ప్రపంచంలోని 12 మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు ఈ దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం. నేడు ఆ విస్తారమైన జీవ సంపదలో 10 శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికిపైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు లుప్తమైపోయాయి. విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను మన జీవనశైలితో రూపుమాపేశాము. సముద్రతీరాలను అతలాకుతలం చేసేశాము. ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొందిస్తున్నారు.వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణారహితంగా వాడేలా చేసింది. దీంతో మన నేలను, దానిపై నివసించే విలువైన జీవసంపదను కోల్పోవాల్సి వచ్చింది. అంతేకాదు, అత్యధిక కీటక నాశనులను ఉత్పత్తి చేసే దేశంగా భారత్ విరాజిల్లుతోంది. ఇటువంటి అవాంఛనీయ చర్యల వల్ల దారుణంగా నష్టపోయాం. అంతేకాదు అపార జీవజాతులు అంతరించిపోయాయి.మన దేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) ఎక్కడున్నారో అక్కడ జీవవైవిధ్యం ఎక్కువగాను, పదిలంగానూ ఉంది. మన దేశంలో 53 మిలియన్ల కంటే ఎక్కువమందే ఆదివాసులు నివసిస్తున్నారంట. వారిలో దాదాపు 53 తెగలున్నాయి. మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్‌లో 80 శాతానికంటే ఎక్కువమంది గిరిజనులు ఉన్నారు. అక్కడే జన్యు వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాలలోనే అధికం. ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తోంది. వీటిని రూపొందించే, ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యుమార్పిడివల్ల వచ్చే ప్రభావాలు స్వల్పకాలంలో, దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్య యనం చేయకుండా వీటిని ఏ జీవజాతుల్లోనూ ప్రవేశ పెట్టకూడదు. తొందరపడితే ప్రస్తుతం మనుగడలోని జీవజాతికే ప్రమాదం వాటిల్లు తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.మన జీవనశైలిని మార్చుకోవాలి. రసాయన కాలుష్యాన్ని అరికట్టి భూతాపాన్ని తగ్గించాలి. జంతువుల్ని, మొక్కల్ని పరిరక్షించుకోవాలి. చాలా మంది జంతువుల చర్మాలతో చేసే వస్తువుల్ని వాడుతుంటారు. దీన్ని మానుకోవాలి. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.జీవరాశులనికాపాడుకుందాం.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చరిత్ర సృష్టించారు

వేసిన పునాదుల వల్లే నేడు ప్రపంచంతో భారత్ పోటీ పడుతోందని ఆయన చెప్పుకొచ్చారు. పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.

తెలంగాణ రాష్ట్రానికి పురుడుపోసిన వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును మన్మోహన్ పాస్ చేయించారని, ఇందుకు తెలంగాణ ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణకు రాష్ట్ర హోదా కల్పించిన మానవతావాది, రాష్ట్రానికి ఆత్మబంధువు మన్మోహన్ సింగ్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. భారతరత్న ఇచ్చి మన్మోహన్‌ను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు. తెలంగాణలో మన్మోహన్‌ను విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. మాజీ ప్రధాని విగ్రహం తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి నింపుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్కిల్స్ వర్సిటీ.. అద్భుత ఆలోచన

ఏర్పాటవుతున్న అంతర్జాతీయ ఐటీ కంపెనీల వివరాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను సత్య నాదెళ్ల ప్రశంసించారు. ఉపాధి అవకాశాలు పెంచడంలో స్కిల్స్ వర్సిటీ తెలంగాణను మరోస్థాయికి తీసుకెళు తుందన్నారు. పరిశ్రమల భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేయడం అద్భుతమైన ఆలోచన అని కొనియాడారు. స్కిల్స్ వర్సిటీతోపాటు యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ సహకారం ఉంటుందని సత్య నాదెళ్ల సీఎం రేవంత్‌రెడ్డికి హామీ ఇచ్చారు. నైపుణ్యాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులే హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ 50 నగరాల్లో ఒకటిగా నిలుపుతాయని అభిప్రాయపడ్డారు.

ఏఐ, జెన్ ఏఐ, క్లౌడ్ రంగాల్లో సహకరించండి: సీఎం రేవంత్

హైదరాబాద్‌లో ఏర్పాటైన తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, ప్రస్తుతం నగరంలో 10 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్‌లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిందన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెట్టుబడులను విస్తరిస్తున్నందుకు సత్య నాదెళ్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏఐ, జెన్ (జెనరేటివ్) ఏఐ, క్లౌడ్ రంగాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోందని, దీనికి మైక్రోసాఫ్ట్ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. నగరంలోని మేకగూడ, షాద్‌నగర్, చందన్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ మూడు డేటా సెంటర్లను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇవి కొన్ని నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దీనిపైనా సమావేశంలో చర్చ జరిగింది. త్వరగా వీటి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని సత్య నాదెళ్ల అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో 10మంది ఐపీఎస్ అధికారులు బదిలీ..

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది ఐపీఎస్‌లను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్‌లను బదిలీ చేసింది సర్కార్. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.

ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్.ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్.భువనగిరి ఏఎస్పీగా రాహుల్‌రెడ్డి.దేవరకొండ ఏఎస్పీగా మౌనిక.కామారెడ్డి ఏఎస్పీగా చైతన్యరెడ్డి.నిర్మల్ ఏఎస్పీగా రాజేష్ మీనా.జనగామ ఏఎస్పీగా చేతన్ నితిన్.కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా శుభం ప్రకాష్.భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్.డీజీపీ ఆఫీస్‌కు అంకిత్‌కుమార్ అటాచ్.

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ 60 రాకెట్

ఈ పీఎస్ఎల్వీ సీ 60 ప్రయోగానికి ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది.
మరోవైపు ఎస్ఎల్వీ సీ 60 ప్రయోగం విజయవంతం కావడం.. టార్గెట్, చేజర్ ఉపగ్రహాలను కక్ష్యలో వాహక నౌక ప్రవేశపెట్టడంతో.. షార్‌లో సంబరాలు మిన్నంటాయి.

పీఎస్ఎల్వీ సీ 60 రాకెట్ బరువు 229 టన్నులు, ఎత్తు 44.5 కిలోలు. 440 కిలోల బరువు ఉండే ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలతో పాటు, 24 బుల్లి ఉపగ్రహాలని నింగిలోకి పీఎస్ఎల్వీసీ - 60 రాకెట్ చేర్చనుంది. ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు రెండేళ్ల పాటు సేవలు అందించనున్నాయి. డాకింగ్ సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానంతో రోధసీలో ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలని అనుసంధానం చేసేలా శాస్త్రవేత్తలు వీటిని డిజైన్ చేశారు.
అనుసంధానం అనంతరం విడిపోయి భూపరిశీలన, సహజ వనరుల పర్యవేక్షణ, పచ్చదనం, రోదసీలో రేడియో ధార్మికతపై అధ్యయనం చేయనున్నాయి. అలాగే మానవ సహిత ప్రయోగాలకు డేటాను ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు అందివ్వనున్నాయి. ఈ రాకెట్ ప్రయోగంతో అంతరిక్ష కేంద్ర నిర్మాణానికి ఇస్రో తొలి అడుగు వేసినట్లు అవుతుంది.

# మద్యం ప్రియులకు పండగే.. పండగ

ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రభుత్వం వివిధ ప్రత్యేక కార్యక్రమాలు, కార్యక్రమాలను గ్రీన్‌లైట్ చేసింది.
గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కొన్ని షరతులకు లోబడి తన అధికార పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతులు మంజూరు చేసింది. పార్టీలు, పబ్‌లలో డ్రగ్స్ వాడకుండా చూడాలని ఈవెంట్ నిర్వాహకులను ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు కూడా జారీ చేశారు. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వైన్ షాపులను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచడానికి అనుమతించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

# రాష్ట్రంలో మళ్లీ పెరుగుతున్న చలి

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో చలి తీవ్రత మళ్లీ పెరుగుతోంది. రాబోయే ఐదు రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గడిచిన వారం పది రోజులుగా తుపాన్ ప్రభావంతో రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14-22 డిగ్రీల మధ్య నమోదు అయ్యాయి. చలి తీవ్రత పెద్దగా కనిపించలేదు. ఆదివారం రాత్రి నుంచి మళ్లీ పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలకు పడిపోయాయి. 14 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11-15 డిగ్రీల మధ్య నమోదు అయ్యాయి. ఆదివారం రంగారెడ్డి జిల్లా చందనవల్లిలో 11.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఏజెన్సీ విద్యపై ఐటిడిఏ నిర్లక్ష్యం.

## ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలి.
## పాఠశాలల మూసివేత పై మంత్రి స్పందించాలి.
## ఆదివాసీ సంఘాల జేఏసీ డిమాండ్.

**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 30/ అక్షరం న్యూస్:-**
ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యంతో ఏజెన్సీ విద్య కుంటుపడుతుందని ఆదివాసి సంఘాల జేఏసీ నాయకులు ఏ ఎన్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొర్స నరసింహ మూర్తి,ఏ ఎస్ పి జాతీయ ఉపాధ్యక్షులు ఉయిక శంకర్,జీ ఎస్ పి రాష్ట్ర నాయకులు పూనెం సాయి లు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని అటవీ శాఖా విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికే యుల సమావేశంలో ఐటీడీఏ విద్యా శాఖాధి కారి,పాలనాధికారి పని తీరుపై ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులులేక గిరిజన ప్రాథమిక పాఠ శాలలు మూత పడుతుంటే చోద్యం చూస్తు న్నారా అని ప్రశ్నించారు.ఉపాధ్యాయులను నియమించకుండా ఏజెన్సీ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లేక మండలంలోని ముత్తారం, కలిపాక పాఠశాలలు మూత పడ్డాయని విద్యా శాఖ అధికారిపై మండిపడ్డారు.నాలుగు నెలల నుండి రెండు పాఠశాలల్లో 50 మంది గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేసిన నయవం చకుడు ఏజెన్సీ విద్యాశాఖ అధికారి అని అన్నారు.విద్యా శాఖ అధికారి తప్పులను ప్రాజెక్ట్ అధికారి సమర్థించడాన్ని జేఏసీ నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు.317 జి ఓ ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల కారణంగా ఏజెన్సీ విద్య పతనావస్థకు చేరుకుందన్నారు.ఆంగ్ల విద్యదేవుడె రుగును గాని కనీసం నాసిరకం విద్యకు కూడా ఆదివాసీ బిడ్డలు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ విద్య కుంట పడడానికి ప్రాజెక్ట్ అధికారి చేతగాని తనమే అన్నారు.నాగారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 29 పాఠశాలలు మూతపడ దంతో గిరిజన బిడ్డల బ్రతుకులను అధికారులు చీకటి మయం చేశారన్నారు.ఉపాధ్యాయులు కావాలని అడిగితే ప్రజా ప్రతి నిధి పైన కేసు



పెట్టిన నియంత..గిరిజన విద్యా ద్రోహిగా విద్యాశాఖ అధికారిని ఆదివాసీ సంఘాలు అభివర్ణించాయి.పాఠశాలలపై పర్య వేక్షణ లేకపోవడంతో కొంత మంది ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని అన్నారు. తరగతిగదిలో చరవాణితో కాలక్షేపం చేస్తు న్నారని అన్నారు.గిరిజన విద్య నాశనం అవు తున్నా జిల్లా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఉపాధ్యాయులు కావాలని ఆదివాసీలు ధర్నాలు చేస్తుంటే మంత్రి మౌనం దేనికి సంకేతం అని నిలదీశారు.ఆదివాసీ బిడ్డల బ్రతుకులను బలి చేసిన ప్రాజెక్ట్ అధికారి,డిడి ల పై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ డిఎస్సి నిర్వహించా లన్నారు.సి ఆర్ టి నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలన్నారు.పతనం అవుతున్న ఏజెన్సీ విద్య పైన జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఏజెన్సీ విద్య బలో పేతం కొరకు ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఐటీడీఏను వేల మంది తో ముట్టడిస్తామని హెచ్చరించారు.జి ఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్య క్షులు కుంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి..రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**



నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి కోరారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఎస్.ఐ రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి విజ్ఞప్తి చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం, రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం, రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్), గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని వారుహెచ్చరించారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్.ఐ రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవివెల్లడించారు. మధిర మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రుగొండలో మున్నూరు కాపు సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో సోమవారం మున్నూరు కాపు సంఘ క్యాలెండర్ను మండల అభివృద్ధి అధికారి అశోక్, మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘం మండల కమిటీ గ్రామ కమిటీ బాధ్యులు రామిశెట్టి సైదయ్య, వెలగల మధు, రంగిశెట్టి రాము, అంచా కృష్ణ , పూసాల లక్ష్మీపతి, శెట్టిపల్లి కృష్ణయ్య, గాజుల ప్రసాద్, ఆళ్ల శ్రీనివాస్, ఆకుల రాంబాబు, పులి సత్యం, భూపతి రమేష్, ఆకుల శ్రీనివాసరావు, పసుపులేటి మంగయ్య, చలవాది నరసింహారావు, చిన్నం రామకృష్ణ, కంభంపాటి సతీష్, అంచ యాకయ్య, జ్యోతి దర్గయ్య, గంగారపు సత్యనారాయణ, ఆళ్ల వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, రామిశెట్టి బాల ప్రసాద్, అంచ సత్యనారాయణ, పసుపులేటి నాగేశ్వరరావు,
చల్ల మల్లయ్య, ఆదిమల్ల రమేష్, చిన్న శెట్టి మహేష్, మక్కా రమేష్, అంచ శ్రీను , దయాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళపై ప్రమాదకరంగా ఉన్న కరెంటు లైన్ తొలగించాలి



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**

కానాపురం హవేలీ నాలుగో డివిజన్ మంచి కంటి నగర్ ఏరియాలో ఇళ్లపై ఉన్న ఎల్టి లైన్ కరెంటు తీగలను తక్షణమే తొలగించాలని సిపిఎం పార్టీ హవేలీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరెంటు డి.ఇ రామారావుకి సంతకాలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రం మండల కార్యదర్శి దొంగలు తిరుపతిరావు ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ మంచిగంటి నగర్ ప్రాంతంలో సుమారు 40 ఇళ్ళ పై అతి తక్కువ ఎత్తులో కరెంటు
తీగలు ఉండటంవల్ల అక్కడి ప్రజలు నిత్యం బిక్కు,బిక్కుమంటు జీవిస్తున్నారు. వర్షం వస్తే చెట్ల కొమ్మలు తగిలి కరెంటు తీగలు చిట,చిట మంటూ మంటలు వచ్చి వైర్లు కాలిపోవడం ట్రాన్స్ఫార్మర్ పేల్పోవడం, ఇళ్లలో ఉన్న టీవీలు, ఫ్రిజ్ లు, వాషింగ్ మిషన్లు, కాలిపోవడం జరుగుతుందని, దీనివల్ల ప్రజలు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని తక్షణమే అధికారులు స్పందించి ఎల్టి లైన్ తొలగించాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజల చేత సంతకాల సేకరణ చేసి ఈరోజు కరెంటు డి రామారావు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, తక్షణమే సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.



టేకులపల్లి బ్రిడ్జి బైపాస్ వద్ద ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని వినతిలి ....
ఖానాపురం హవేలీ ఏడో డివిజన్ టేకులపల్లి బ్రిడ్జి వద్ద బైపాస్ రోడ్డు పక్కన ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్య తీసుకుని ఆ స్థలాన్ని రక్షించాలని సిపిఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ తాసిల్దార్ కి సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత 50 సంవత్సరాలుగా టేకులపల్లి , లక్ష్మీ నగర్, ఇందిరానగర్ ప్రాంత వాసులకు సౌకర్యవంతంగా ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని ఒక రౌడీషీటర్ కొంతమంది గుండాల ప్రోత్సాలంతో ఆక్రమించి ఫెన్సింగ్ వేసుకొని తన అవసరాలకు వాడుకుంటున్నాడని, అక్కడ ప్రజలు ఈ విషయంపై అతనిని నిలదీస్తే తప్పుడు డాక్యుమెంట్స్ చూపించి ఇది నా స్థలం మీరు అడ్డు వస్తే మర్యాదగా ఉండదని బెదిరిస్తున్నాడని అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కబ్జాకు గురైన స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేసి పటిష్టంగా ఫెన్సింగ్ వేసి అక్కడ స్మశాన వాటికలో అవసరమైనటువంటి సకల సౌకర్యాలు కల్పించాలని, ఈ స్మశాన వాటికను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సిపిఎం నాయకులు తాసిల్దారుని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, హవేలీ మండల కార్యదర్శి దొంగలు తిరుపతిరావు జిల్లా కమిటీ సభ్యులు ఎన్నింటి రమ్య, సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరరావు, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, గాలి అంజయ్య, బోడెపుడి వీరభద్రం, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించండి.

### ఏన్కూర్ ఎస్సై ఉఫాతుల్ రఫీ.

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**





రాబోయే కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించండి అని ఏన్కూర్ ఎస్సై రఫీ కోరారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ తో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజల్ని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ విద్యార్థులకు ద్విచక్ర వాహనం ఇస్తే జైలుకు పంపిస్తామని ఆయన అన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైతే ఆ బాధ్యత పేరెంట్స్ దే పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. డిసెంబర్ 31 వ తేదీ రాత్రి కొత్త సంవత్సరం మండలంలో అంతట డంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వగృహంలో , కొత్త సంవత్సరం రోజున ఆనందంగా ఉండాలని, సంతోషంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని అన్నారు. కొత్త సంవత్సరం పేరు చెప్పి మితిమీరి మద్యం తాగి రోడ్ల మీదకు రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగి అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని పేర్కొన్నారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో దేశ వ్యాప్తంగా మరణించిన వారిలో యువత ఎక్కువగా ఉందన్నారు. అతిగా మద్యం సేవించి రోడ్ల మీద తిరిగే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి డీజే లు పెట్టి, అల్లరి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేద పాఠశాలకు నిత్యవసర వస్తువులు..



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు దంపతుల మనవరాలు పైడిపల్లి గ్రీష్మ సోదరి పుట్టినరోజు సందర్భంగా వైరాలోని వేద పాఠశాల నందు నిత్య అవసర వస్తువులు కూరగాయలను అందించారు. అనంతరంవేద పాఠశాల పండితులైన కుమార్ శర్మ శిష్యులు పూజలు నిర్వహించి పైడిపల్లి గ్రీష్మ సోదరిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చింతలపూడి వెంకటేశ్వరరావు సీత దంపతులు లయన్స్ సభ్యులు కన్యధార హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి.

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ




**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి. మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీటి అందించాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )**

సమృద్ధిగా వర్షాలు కురిసి మానేరు డ్యామ్ లో నీరు ఉందని రైతులు ఆనందంతో వరి నారుపోసుకున్నారని.సాగునీరును 18వ స్వెటర్ వరకే నీరుస్తామని అధికారులు చెప్పడం తో టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి
ముస్తాబాద్ తహసిల్దార్ సురేష్ మానేరు నీళ్లు రాని కాల్వ కింది రైతులందరితో కలసి వెళ్లి వినతిపత్రం అందచేశారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని తహసీల్దార్ ను కోరినట్లు వారు తెలిపారు వారు మాట్లాడుతూ . కడుపునిండా కాలమైన కాలువ ద్వారా అందరికీ నీరు ఇవ్వని పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదిఅని . కెనాల్ చివరి ఆయకట్టు ప్రతి ఎకరానికి నీరు ఇవ్వకుంటే రేవంత్ రెడ్డి సర్కార్ కు వ్యతిరేకంగా రైతు ఉద్యమము ముస్తాబాద్ నుండి ప్రారంభమవుతుందని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి మంత్రి కేటీఆర్ సహాయంతో మండుటెండల్లో మానేరులోకి నీటిని తీసుకొచ్చి చివరి ఆయకట్టవరకు సాగునీరు అందించారని ఇప్పటి ప్రభుత్వం ఎందుకు నీరు అందిస్తలేదని ప్రశ్నించారు
గతంలో మాదిరిగా చివరి ఆయకట్టకు నీరు అందించాలని సిరిసిల్ల రైతులను మర్చిపోతామని అని భావిస్తే రైతు ఉద్యమాన్ని సిరిసిల్ల ప్రాంతం నుంచి మొదలుపెడతామని హెచ్చరించారు ఆది శ్రీనివాస్ ఈ నియోజకవర్గం లో సాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు
ఈ కార్యక్రమం లో
బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి. రైతులు అక్కపెల్లి నారాయణ, సుంచు దేవయ్య, చెవుల బాలేల్లు, జంగం పెద్దులు, లోకం శ్రీను, బాలయ్య, రాజయ్య, బాబు, నర్సిలు, ఎడ్ల రాజు, పెద్దూరి యాదగిరి, లక్కిరెడ్డి యాదగిరి, బిట్ల రవి, లింగం, నారాయణ, బాలరాజు, పాల్గొన్నారు.



## ఆపరేషన్ స్మైల్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

### ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలను గుర్తించడం,అక్రమ రవాణా కు గురైన చిన్నారులను రక్షించి,వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న 'ఆపరేషన్ స్మైల్'-%శ×% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరి అన్నారు. 2025 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పదకొండవ 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, కార్మిక, విద్య మరియు ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఎన్ జిఓ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ మాట్లాడుతూ... బాలకార్మికులు, చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించాలన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని? అన్నారు.



## జనవరి 20 లోగా పెండింగ్ ఉపకార వేతన దరఖాస్తు ఫారాలు అందించాలి...

### జిల్లా బి.సి. అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోనీ ప్రభుత్వ, ప్రైవేటు, యూనివర్సిటీ ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు 2017-18 నుండి 2023-24 సంవత్సరాల వరకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను జనవరి 20లోగా అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్ లో రెండవ అంతస్తులో ఉన్న జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను అందజేయాలని, ట్యూషన్ ఫీజులకు సంబంధించి చాలా అప్లికేషన్లు నో-ఫీజు అని ఈ-పాస్ వెబ్ సైట్లో చూపించడం జరుగుచున్నదనీ, కళాశాలల యాజమాన్యం వారు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో, పియంయు సెంటర్ లో సంప్రదించి ఫీ-స్ట్రక్చర్ ను ఈ-పాస్ వెబ్ సైట్లో అప్డేట్ చేయించు కోవాలని, ఫీజు స్ట్రక్చర్ ను అప్డేట్ చేయని కళాశాలలకు ట్యూషన్ ఫీజు రాకపోతే సంబంధిత కళాశాలల యాజమాన్యం వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, అట్టి వారిపై శాఖాపరమైన చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని జి. జ్యోతి ఆ ప్రకటనలో తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి.

## వేడుకల పేరుతో ప్రజలకు భంగం కలిగించవద్దు. భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. హెచ్చరించిన సీఐ బండారి కుమార్.

**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:-**

నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఇతరులకు ఇబ్బంది కలిగించ కుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ అన్నారు.వేడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని హెచ్చరించారు.సోమవారం పోలీస్ శాఖ తరపున ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకలను జరుపుకునే వారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసువారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరం మొదటి రోజు విషా దకర ఘటనలతో ఆరంభం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు యుక్తవ యసు,మైనర్ పిల్లలకు బైకులు,కార్లను ఇవ్వొ ద్దని సూచించారు.మితి మీరిన వేగంతో నిర్ల క్ష్యంగా లేదా మద్యం మత్తులో వాహనాలను నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి పిల్లల విష యంలో బాధ్యతగా ఉండాలన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి వాహ నాలు నడిపే వారిపై డ్రంకెన్-డ్రైవింగ్ కేసులు నమోదు చేయడం జరుగు తుందన్నారు. అతివేగంతో ప్రమాదకరంగా త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడిపే వారిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తించిన, వేధింపులకు పాల్పడిన న్యూసెన్స్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.నూత న సంవత్సర వేడుకలకు ప్రత్యేక కార్యక్రమాలకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించి ఈవెంట్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వ హిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామ న్నారు.సౌండ్ సిస్టం పెట్టి శబ్దకాలు ష్యాన్ని కలి గిస్తూ వృద్ధులకు,పేషెంట్లకు,గర్భవతులకు,పిల్ల లకు,ప్రాణహాని కలిగే విధంగా ప్రవర్తించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనాలను-తదితర వస్తు సామాగ్రిని సీజ్ చేసి కఠిన సెక్షన్లను నమోదు చేసి జైలుకు పంపే విధం గా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలందరూ పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహక రించాలని కోరారు.నూతన సంవత్సర వేడుక లను శాంతియుత ఆహ్లాదకరమైన వాతావర ణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# 2002-2003 బ్యాచ్ 10 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## -వివేకానంద విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆర్మూర్, /నిజామాభాద్,డిసెంబర్ (30 అక్షరం న్యూస్ )

ఇందూరు నగరం వర్ని రోడ్డులో ఉన్న పద్మా నగర్ రోడ్ నెంబర్ 1 లోని వివేకానంద విద్యాలయం లో పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు వంశీ ఇంటర్నేషనల్ హెూటల్ నందు గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 2002-2003 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ చిన్న నాటి మిత్రులను, చదువు చెప్పిన గురువులను కలుసుకొని సందడి సందడిగా ఆనందంగా గడిపారు. తమ గురువుల ప్రతిభా విశేషాలను కొనియాడుతూ, వారి కారణంగానే ఇంత వారిమయ్యామని సభాముఖంగా వారిని ఘనంగా సన్మానించారు. వివేకానంద అంటే ఒక పేరు కాదు ఒక బ్రాండ్ అని తమ పాఠశాల కార్యకలాపాలను ఉదయం ప్రార్థన సమయం నుండి సాయంత్రం ఇంటికి వెళ్లే వరకు నిర్వహించే అన్ని అంశాలను గుర్తు చేసుకున్నారు. తమ గురువులు తెలుగు మొదలుకొని సాంఘిక శాస్త్రం వరకు ఏ విధంగా చెప్పేవారో వారి సముఖంలోనే ప్రస్తుతించారు. తమ గురువుల హావ భావాలను ఆనందంగా గుర్తు చేసుకున్నారు.

సన్మాన గ్రహీతలలో రవికాంత్ , హరి దాస్ , సందీప్ దేశ్పాండే , రాజకళ , మాధవ్ దేశ్పాండే , కిషన్ , ఎమ్మెస్ కే శ్రీనివాస్ , ఉషా గారు, పి శ్రీనివాస్ , విజయ్ కుమార్ , సతీశ్ , అనురాధ , రఘువీర్ , చింతల శ్రీనివాస్ గుప్త, రాజేశ్ , నివేదిత , శ్రీధర్ , సునంద ,రామ మొదలగు గురువులు, శంకర్ భయ్యా, దాస్ భయ్యా మొదలగు అటెండర్లు ఉన్నారు.

సన్మాన గ్రహీతలు హర్షం వ్యక్తం చేస్తూ ఆనాటి చిన్న పిల్లలు ఎదిగి ఇంత వారయ్యారని బ్యాంకింగ్ రంగంలో కొందరు, డాక్టర్లుగా కొందరు, సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా కొందరు, వ్యాపారవేత్తలుగా కొందరు, మంచి గృహిణిలుగా కొందరు స్థిరపడడం ఉపాధ్యాయులకు ఆనందంగా ఉందని మెచ్చుకున్నారు.

వివేకానంద విద్యాలయం 2002- 2003 బ్యాచ్ విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలను వీడియో ద్వారా ప్రదర్శించి చూపించారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అందరూ మెచ్చుకొని




భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని మేం మార్గదర్శనం చేస్తామని ఉపాధ్యాయులందరూ హామీ ఇచ్చారు.

విద్యార్థులందరూ మాట్లాడుతూ వివిధ జిల్లాలలో వివిధ రాష్ట్రాలలో వివిధ దేశాలలో స్థిరపడ్డ విద్యార్థులను ఒక దగ్గరికి చేర్చడానికి రెండు సంవత్సరాలుగా కష్టపడ్డామని ఆ కష్టానికి తీపి ఫలితాన్ని నేడు అనుభవిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఏకత్రం చేయడానికి చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని ఆ బ్యాచ్ విద్యార్థులు ఆర్మూర్ శ్రావణ్ పటేల్, అజయ్, విష్ణు, మఠం శ్రావణ్, వంశీ,గౌతమ్, స్పందన, దివ్యగాయత్రి, స్వాతి,దీప లు వైభవం గా నిర్వహించారు.

# అన్ని వర్గాల రాజకీయ అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం

## -ఆవునూరి దయాకర్ రావు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )**

అన్ని వర్గాల వారికి రాజకీయంగా అవకాశం కల్పించినా ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు అన్నారు.సోమవారం సి ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముస్తాబాద్ మండల మాజీ అధ్యక్షులు సుద్దాల దేవయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణాలో పార్టీ బలోపేతం చేయడానికె సభ్యత్వ నమోదును నియోజకవర్గంలోని అన్ని మండల,గ్రామాలలో అత్యధికంగా చేయించడం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉండి ప్రజాశ్రేయస్సు పరిపాలన దిశగా ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కూర బిక్షపతి,గంపల నర్సింహారెడ్డి,దేవేందర్, నారోజు చారి తదితరులు పాల్గొన్నారు..

# డిసెంబర్ 31వ రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )**



డిసెంబర్ 31రోజునముస్తాబాద్ మండల వ్యాప్తంగా , గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ తెలిపారు ,నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని,అర్ధరాత్రి బైక్ విన్యాసాలు అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు డిసెంబర్ 31వ తేదీన మండల వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు.ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్ ఐ ప్రజలకు సూచించారు.2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,మండల ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 30 :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం నాయకులు సోమవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, మైలారం వెంకటేశ్వర్లు, కడారి ఐలయ్య, పొదల లవకుమార్, కడారి అంజనేయులు, నరేష్, కడారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం, శాంతి కోసం ముస్లిములు ముందుకు రావాలి

## జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజాహరుద్దిన్

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**




సమాజంలో న్యాయం, శాంతి స్థాపన కోసం ముస్లిములు మందుకు రావాలని జమాతె ఇస్లామీ హింద్( జే ఐ హెచ్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజాహరుద్దిన్ పిలుపునిచ్చారు. స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని , ప్రసంగించారు. “శాంతియుత, న్యాయవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే, మనకు ఉన్నతమైన నైతిక స్వభావం అవసరం , ఇస్లాం పట్ల సానుకూల ప్రజాభిప్రాయాన్ని ఏర్పరచడానికి గల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముస్లింలు, ఇతర వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ వారి మధ్య ఐక్యత ఉండాలని దాని ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుతం ఈ వర్గాలు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారని.. అయితే కఠినమైన దశలను అధిగమిస్తేనే విజయాలు సొంతమవుతాయని చెప్పారు. పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా చింతించకుండా వాటిని సవాల్గా తీసుకొని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మజిద్, రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్, ఇంద్రనగర్ అధ్యక్షులు నిజాముద్దీన్, ఇస్లాంపేట అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, హుస్సేన్ బీ, ఖాసిమ షాహిన్, సభ్యుల అబ్దుస్ సుబూర్, అబ్రార్ అలీ, అక్బర్ మూసా ,షేక్ హసన్ మియా , అబ్దుల్ ముజీబ్, అబ్దుల్ రజాక్, గౌస్ ,షెక్ ఇలియాస్,షెక్ మలిక్ ఫయాజ్,యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం , కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ కొరకు జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలి...

**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)**

ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులలో మార్చి 2020 సంవత్సరం నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ సత్తుపల్లి, మధిర, తిరుమలయపాలెం ఏరియా ఆసుపత్రిలలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు ఒక వేయి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జనవరి 6 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నకిలీ రిపోర్టర్ల పై చర్యలు తీసుకోవాలి

## -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కి కొత్తగూడెం జర్నలిస్టుల వినతి ...



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్ :**

జిల్లాలో రిపోర్టర్లమంటూ చలామణి అవుతున్న నకిలీ జర్నలిస్టుల లపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి కొత్తగూడెం జర్నలిస్టులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు ఇతర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికలు వంటి సామాజిక మాధ్యమాలను అడ్డుపెట్టుకొని రిపోర్టర్లంటూ ముసుగు ధరించి తిరుగుతూ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కోరారు. అదేవిధంగా జిల్లా ప్రెస్ క్లబ్ పేరుతో ఈ నకిలీ విలేకరులు వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై నకిలీ రిపోర్టర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిజమైన జర్నలిస్టులు ఆధారపురితంగా అవినీతి, అక్రమాలపై వార్తా కథనాలు ప్రచురించి సమాజానికి మేలు చేసేవారని, కానీ కొందరు నకిలీ జర్నలిస్టుల వల్ల అసలైన జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇకపై ఎవరైనా అనుమతి లేని యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికల పేర్లతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్,పందుగ రేశ్వంత్,చావా పాపారావు,దాట్ల రవీందర్ నరసింహారావు,ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.


# 99 టీవీ2025 క్యాలెండర్ను ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ :

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్త గూడెం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్ :**

జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం 99 టీవీ 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ షేక్ ఖాసిం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99టీవీ ప్రేక్షకులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలయి తెలియజేశారు. ఈ సంవత్సరం ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని యువత ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్1930 చేయాలని సూచించారు. అదేవిధంగా యువత గంజాయి మత్తుకు డ్రగ్స్ కు గురి అవుతున్నందున ఎవరైనా గంజాయి విక్రయించిన సేవించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్, శేఖర్, వినోద్ నాయక్ పాల్గొన్నారు...



# మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు



తాసిల్దార్ బి యాకన్నా

**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 30(అక్షరం న్యూస్)**

మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన తాసిల్దార్ బి యాకన్న ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఓదెల మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు మరియు మాజీ సర్పంచ్లకు ఎంపిటిసి లకు ప్రజాప్రతితులకు ప్రజలకు పాత్రికేయ మిత్రులకు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు నూతన ఉత్తేజంతో పనిచేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరికి అన్ని శుభాలే కలగాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తాసిల్దార్ బి యాకన్న

# సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలి.

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )**

డిసెంబరు 30: మండలంలోని మేకలగట్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయ పోస్టును వెంటనే భర్తి చేయాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిం చారు. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయ డానికి సత్వర చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో గ్రామస్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సాధిక, సంధ్యారాణి, సుధాకర్, పరుశరాములు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి -ఎస్సై రమేష్

ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు ముందుగాఓదెల మండల ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు,యువత డిశంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి. అన్నారు 31వ తేది రాత్రి 7 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుంది అన్నారు డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకునే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసు ల సూచనలు పాటించాలి, వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మోటార్ సైకిల్స్ పైన రాత్రి వేళల్లో బయట తిరిగి ప్రమాదాలు గురికాకుండా అదుపులో పెట్టుకోగలరనీ అన్నారు అన్నారు. 31వ తేది రాత్రి 7 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ కొలనూర్ , ఓదెల, కనగర్తి,గుంపుల, గుండ్లపల్లి, పోత్కపల్లీ, లో నిర్వహిస్తాము.మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పరుస్తాము, అదేవిదంగా వాహనము సీజ్ చేయడం లైసెన్స్ రద్దు చేయడం మరియు బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. అన్నారు. మరియు గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలు సేవించే వారి పై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. వారిపై కఠిన చర్యలు తీసుకొని జైల్ కు పంపబడును.. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు. మఫ్టీ టీమ్స్ తో అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.ఆర్కెస్ట్రా, డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు. అన్నారు. ముఖ్యంగా యువత పై కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు,ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు, కావున యువత గమనించగలరు. మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. అని అన్నారు. నూతన సంవత్సరం వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికేట్స్, మఫ్టీ టీమ్స్, లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. పై సూచనలు పాటిస్తూ ప్రజలు మరియు యువత యొక్క అమూల్యమైన జీవితం ప్రమాదాల బారిన పడకుండా చూడడం పోలీస్ వారి బాధ్యత.ప్రజలు పోలీసు ల సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.




# భూ భారతి తో భూ సమస్యలు మొత్తం పరిష్కారం కావు..

## సమగ్ర భూ సర్వే చేపట్టాలి ..మంత్రి వర్గ ఉప సంఘం సమావేశాలు
## పేరుతో రైతు భరోసా జాప్యం తగదు ..తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం/ వైరా డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం:- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి -2024 కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి -2020 కంటే మెరుగైన ఆర్వో ఆర్ గా ఉండవచ్చు కానీ భూ సమస్యలు మొత్తం పరిష్కారం చేయలేదు అని , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు కు సమగ్ర పరిష్కారం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లో భూములు సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది అని అప్పటి నుంచి భూములు అనేక మంది చేతులు మారి పట్టా ఒకరు పేరుతో ఉండి సాగులో మరొకరు ఉన్న పరిస్థితుల్లో సమగ్ర సర్వే చేసి అనుభవం ఆధారంగా హద్దులు నిర్ణయించి ప్రతి కమతానికీ భూధార్ నెంబర్ ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు . కొత్తగా ల్యాండ్ ట్రైబ్యునల్ ఆహ్వానించే పరిణామం అన్నారు, అనుభవదారు కాలం తోపాటు కౌలు రైతుల గుర్తింపు కూడా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు.రైతు భరోసా విధివిధానాలు రూపకల్పన పేరుతో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశాలు పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు, శాటిలైట్ చాయా చిత్రాలు ఆధారంగా రైతు భరోసా ఇవ్వడానికి వానాకాలం పంట, రబీ సీజన్లో పంట ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని అన్నారు, స్తానిక వ్యవసాయ అధికారులు సాగు సర్వే ప్రకారం రైతు భరోసా రెండు సీజన్ లో తక్షణమే విడుదల చేసి రైతుల బ్యాంకు ఎకౌంటు కు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, రచ్చా నరసింహారావు, బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం మమతా రోడ్ లోని ఏర్నేని రామారావు రిసార్ట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మరియు ప్రత్యేక సమావేశము సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ ల ఆధ్వర్యంలో జరిగినది. సమావేశానికి ముందు ఇటీవల మరణించిన విశ్రాంత ఎస్సైలు రాజనర్సయ్య ఆనందరాజులకు శ్రద్ధాంజలి ఘటించినారు. 275 మంది విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొనిన ఈ సమావేశం ఆద్యంతం ఉద్వేగ భరితంగా సాగింది. ఎన్నో సంవత్సరాలు కలిసి పని చేసిన సహచరులు ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. సంఘ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్న స్థంబాద్రి హాస్పిటల్ వైద్యులు పేర్ల హర్ష తేజ, గట్టినేని సురేష్, డి కృష్ణ సుమంతులు పాల్గొని వృద్ధులు ఆరోగ్య పరిరక్షణలో పాటించవలసిన నియమాలను వివరించినారు. టిఎన్జీవోస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ బకాయిలు సాధించుకుందామని అన్నారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన డిఎలు సాధించుకోవాలని అన్నారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం రాజమల్లారెడ్డి, నల్గొండ అసోసియేషన్ అధ్యక్షులు జి లక్ష్మారెడ్డి మొదలగు వారు మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా పోరాటం చేసి ప్రభుత్వము నుండి రావలసిన బకాయిలను సాధించుకోవాలని అన్నారు. ఏర్నేని రామారావు ఆల్ పెన్షనర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ అన్ని సంఘాలు కలిసి పనిచేస్తే ఎన్నో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మరియు సంఘం గౌరవ అధ్యక్షులు లావుడియా రాములు నాయక్ విశ్రాంత ఎస్పీ టీ జనార్ధన్ విశ్రాంత అదనపు ఎస్పీలు ఎస్వి ప్రతాపరెడ్డి, బి అశోక్ కుమార్,విశ్రాంత డిఎస్పీలు బుచ్చయ్య గౌడ్, ఈశ్వరయ్య కె.నర్సయ్య ఆల్ పెన్షనర్స్ గౌరవ అధ్యక్షులు ఏర్నేని రామారావు, స్తంభాద్రి హాస్పిటల్ వైద్యులు, సంఘం కార్యవర్గ సభ్యులు నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించినారు. సంఘం అభివృద్ధికి విరాళాలు అందించిన దాతలను సన్మానించారు.



# సధర్ల్యాండ్ కు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)

ప్రముఖ బహుళజాతి సంస్థ సదర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ కు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం వర్చువల్ గా నిర్వహించిన అర్హత పరీక్షలో సి.యస్.ఈ మరియు ఈ.సి.ఈ కు చెందిన 14 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం చేసే ప్రదేశంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని వారు సూచించారు.కన్సల్టెంట్ అసోసియేట్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్లేస్మెంట్లో గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేశారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనంగా 2.40 నుండి 2.70 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు.టెక్నికల్ నాలెడ్జ్ తో పాటు ఆంగ్ల భాష పై కూడా పట్టు సాధించాలని, కమ్యునికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లో మెళకువలు నేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ప్రస్తుత తరుణంలో బహుళజాతి కంపెనీలలోనే కాకుండా మధ్య స్థాయి కంపెనీలలోను ఆంగ్లం తప్పని సరి అయ్యిందని అని తెలుపుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండి సబ్జెక్టుతో పాటు కమ్యునికేషన్ పై దృష్టి సారించాలని వారు తెలిపారు.ద


ఈ కార్యక్రమంలో సధర్ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ హెచ్.ఆర్. అనుషా తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# గాలికి వదిలేసిన పీసా కమిటీలను

## పట్టించుకోని ఐటీడీఏ పీవో

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 30(అక్షరం న్యూస్)



గంగారం మండలం లోని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అన్ని గ్రామ పంచాయతీల్లో పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. వీళ్ళ పదవి ఐదు సంవత్సరాలు ఉపాధ్యక్షులు కార్యదర్శుల ఐదు సంవత్సరాలు అయిపోయిన. కొత్త కమిటీలు వేసే పరిస్థితిలో ఐ టి డి ఏ లేదు మొబిలైజర్లను కూడా మార్చాలి. కొందరు మొబిలేజర్ లు గ్రామాలలో లేరు కొందరు పనిచేయడం లేదు ఐటీడీఏ పిసా కోఆర్డినేటర్ కు మేము గుర్తు చేయడం జరిగింది ఏ గ్రామపంచాయతీలో పీసా కమిటీలు పనిచేయడం లేదు. ఐ టి డి ఏ పిఓ స్పందించి అన్ని గ్రామ పంచాయతీల్లో నూతన పీసా కమిటీలను ఎన్నుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సుర్ణపాక వెంకటరత్నం డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ గోదావరిఖని స్పూర్తి నిర్వహించిన ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరంలో 47 మంది ఎంపిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో గోదావరిఖని లో ని అర్యవైశ్యభవన్ అడ్డగుంటపల్లి లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కిరాల శ్రీనివాసరావు అతిథులుగా హాజరయ్యారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ హాజరైన వారికి ఉచితంగా కంటి పొరల పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 98 మంది పెషంట్స్ హాజరు కాగా 47 మంది కంటి ఆపరేషన్ కు రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షులు నార్ల ప్రసాద్ కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి కోదాటి ప్రవీణ్ పెద్దపల్లి జిల్లా లయన్స్ క్ల బ్ నేత్ర వైద్య శస్త్ర చికిత్సల కమిటీ చైర్మన్ సందినేని గోపాలరావు ప్రసంగించారు. లైన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రకాష్ చౌడా రమణారావు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 3 న కమిషనర్ రేట్ హెడ్ క్వార్టర్‌లో పాత వాహనాల బహిరంగ వేలం

జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్




రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు పోలీస్ వాహనాల పాత స్పేర్ పార్ట్స్, టైర్స్, బ్యాటరీస్, ఉపయోగించిన ఇంజన్ ఆయిల్ ను లిజనవరి 03-2025లి రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమాచారం కోసం ఆర్ఐ ఎం టి ఓ సంపత్ ను 8712656616 సంప్రదించాలని సూచించారు.

# శ్రీమహాదేవ స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)డిసెంబరు 30:

మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగాఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్-రేణుక దంపతులు సోమవారం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో డుకిరె మహేందర్, యమున,కృష్ణ మూర్తి,లగిశెట్టి లింగయ్య, అంబటి బాలరాజు, పోకల హరిప్రసాద్. వినయ్ కుమార్, ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి



### 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము.

### డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుంది : పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపియస్.,

**జ్యోతి నగర్ ఎన్ టి పి స డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు ప్రజలు ప్రశాంతవంతమైన, శాంతియుత వాతావరణం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఇబ్బందులు కలగా కుండా ప్రమాదాలకు దూరంగా ఉంటూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలు సూచనలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రకటన విడుదల చేశారు.??డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రమాదల నివారణకు, అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ, ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పడికప్పుడు పర్యవేక్షణతో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరీటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని అన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారుఆర్కెస్ట్రా, డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు. మద్యం దుకాణాలు, వైన్ షాప్స్, బార్స్, రెస్టారెంట్స్ ప్రభుత్వ%శీ% అనుమతించిన సమయపాలన పాటించాలి. 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని, వాహనం సీజ్ చేయడం, జరిమానా, లైసెన్స్ రద్దు చేయడం, బైయిండోవర్ లాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబడును.ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు.ముఖ్యంగా యువత పై ఏదైనా కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు కావున యువత గమనించగలరు. మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త, పర్యవేక్షణ ఉండాలి. అందరు బాధ్యతయుతంగా వ్యవహరించాలి. వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్యమైన కూడలిలలో %జజ% కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## దళిత హెడ్మాస్టర్ రాములుపై దాడికి వ్యతిరేకంగా సిఐటియు నిరసన

### దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలి




**జ్యోతి నగర్ డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దళిత హెడ్మాస్టర్ ఎం రాములపై జరిగిన దాడిని నిరసస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సిఐటియు ఎన్టీపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రామగుండం మజీద్ కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో దళిత హెడ్మాస్టర్ ఎం రాములు పై భక్తుల ముసుగులో ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాలు దాడి చేసి కొట్టి అవమానించడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి అన్నారు. ఆయన మాట్లాడుతూ లెక్కల క్లాసులో అయ్యప్ప దుస్తులు వేసుకున్న ఎనిమిదవ తరగతి విద్యార్థి ని ప్రశ్నలు అడిగితే చెప్పనందుకు నిలబెట్టిన దానిని సాకుగా చూపించి అయ్యప్ప డ్రెస్ లో ఉన్న విద్యార్థిని కాలితో తన్నినాడని తప్పుడు ప్రచారం చేసి అయ్యప్ప భక్తులను రెచ్చగొట్టి సుమారు 50 మందితో వచ్చిన మతోన్మాద గుండాలు రాములు గారిపై దాడి చేసి కొట్టారు. అంతేకాక ఆయనతో విద్యార్థి కాళ్లు మొక్కించడమే కాకుండా అక్కడికి వచ్చిన అయ్యప్పల కాళ్ళు మొక్కించి అవమాన పరచడం జరిగింది. ఆచార్యదేవోభవ అంటే గురువు దేవుడితో సమానం అని భావించే మన సమాజంలో ఉపాధ్యాయునితో కాళ్ళు మొక్కించడం నీచమైన చర్య. కావున ఈ దాడిలో పాల్గొన్న మతోన్మాదులను పోలీసులు గుర్తించి వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి, సిఐటియు ఎన్టిపిసి-రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ తుంగపిండి మల్లేష్, హమాలీ సంఘం నాయకులు ఎల్లయ్య, మార్త పోచం, వెంకటేష్, సతీష్, దాసరి కృష్ణ, మున్సిపల్ సంఘం నాయకులు బానోతు శారద , వి నరసయ్య, కౌసల్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడి న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి




### జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ డ్డి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్30:**
నూతన సంవత్సర వేడుకలు నిబందనలకు లోబడిప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డిసూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 31న రాత్రి దాబాలు, హొటళ్లలో మద్యం విక్రయాలు చేపట్టి నిబందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపై వేడుకలు నిర్వహించరాదని, . ఆరు బయట మద్యం తాగినా, అల్లర్లకు పాల్పడినా, మద్యం తాగి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అర్ధరాత్రి తర్వాత యువత రోడ్లపై తిరగకూడదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించండి...

### పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 30.**

కేంద్రం నుంచి నిధులు విడుదలకు కృషిచేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరినట్లు తెలిపారు. సోమవారం హైదరాబాద్ లో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పురపాలక సంఘ పాలకమండలి సభ్యులతో కలిసి పురపాలక సంఘ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.. 300 కోట్ల నిధులు విడుదల సహకరించవలసిందిగా కోరినట్లు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని కురవి రోడ్ ఫ్లైఓవర్ నుండి బేతోల్ గ్రామం వరకు %చీన%-365 అభివృద్ధి అనగా డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌తో పాటు 4-లేన్ %దీ.ు% రోడ్డుతో రోడ్డు విస్తరణ మరియు గాయత్రి గుట్ట నుండి జమాండ్లపల్లి గ్రామం వరకు %చీన%-365 అభివృద్ధి అనగా డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌తో పాటు 4-లేన్ %దీ.ు% రోడ్డుతో రోడ్డు విస్తరణ పనులు మరియు ఇప్పటికే చాలా కాలం క్రితం నిర్మించి ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి వలన ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతున్నందున మున్సిపల్ పరిధిలోని సిగ్నల్ కాలనీ సమీపంలో (వరంగల్ వైపు 2.0 కి.మీ.ల వద్ద) ఇప్పటికే మంజూరైన కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జి (%=వాదీ%) పనులను త్వరగా పూర్తి చేయుట అలాగే మన్మధ తోట సమీపంలో (వరంగల్ నుండి విజయవాడ రూట్‌లో వరంగల్ వైపు 2.0 కి.మీల వద్ద) రైల్వే ట్రాక్ దిగువన ప్రస్తుతం ఉన్న కల్వర్టు/మినీ-బ్రిడ్జి నిర్మాణం / వెడల్పు చేయడం మరియు జిల్లా కేంద్ర గ్రంధాలయం పక్కన రైల్వే స్టేషన్‌లో రైల్వే ట్రాక్‌కి దిగువన ఉన్న కల్వర్టు/మినీ-బ్రిడ్జి నిర్మాణం/వెడల్పు చేయడం మరియు బంధం చెరువు అవుట్‌లెట్ వద్ద (వరంగల్ నుండి విజయవాడ రైల్వే మార్గంలో విజయవాడ వైపు 1.0 కి.మీ. వద్ద) రైల్వే ట్రాక్‌కు మరియు ప్రక్కనే ఉన్న రహదారికి ఎలాంటి ఆటంకం కలగకుండా రైల్వే ట్రాక్ వెంట వరద నీటి కాలువను నిర్మించడం. మరియు మహబూబాబాద్ మున్సిపాలిటీలో రూ.50.00 కోట్లఅంచనా వ్యయంతో ప్రధాన రహదారుల అభివృద్ధి, పురపాలక సంఘ పరిధిలోని వివిధ ప్రదేశాలలో రూ.50.00 కోట్ల అంచనా వ్యయంతో వరద నీటి కాలువల నిర్మాణంచేపట్టుటకు, పట్టణ పేదలకు 5000 కొత్త గృహాల మంజూరు, పురపాలక సంఘ పరిధిలో రూ.25.00 కోట్ల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులు చేపట్టుట కోసం సంబంధిత కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల ద్వారా నిధుల విడుదలకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు .వారి వెంట ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్ , మార్నేని రఘు గ, దౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

### 25 కిలోల బియ్యం ఆర్థిక సాయం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మండలం పాములపేట గ్రామానికి చెందిన గన్న రమేష్ (50) రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు నెలలు మృత్యువుతో పోరాడి డిసెంబర్ 25న మృతి చెందారు. విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ సోమవారం తమ సభ్యులతో వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ గన్న రమేష్ అందరితో మంచిగా మెలిగే వారని, వారి మరణించడం తీరని లోటని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా అండగా ఉంటామని భరోసా నింపి, తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవాభావంతో మెలగాలని, ఆపదలో ఒకరికొకరు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యులు దుర్గం విశ్వనాధ్, చీమల ఆనంద్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, గూడూరి లవన్ కుమార్, మృతుని కుమారులు గన్న రాకేష్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

### -అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవహేళన చేయడమే...
### -వామపక్షాల జిల్లా నేతలు..బస్టాండు సెంటర్లో నిరసన...



**భద్రాద్రికొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్ :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెద్కరును అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, తక్షణమే పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల జిల్లా నేతలు డిమాండ్ చేశారు. వామపక్షాల జాతీయ కమిటి పిలుపుమేరకు దేశ వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండు సెంటరులో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు సహాయకార్యదర్శి గౌని నాగేశ్వరరావు, చంద్రన్నవర్గం నాయకులు కందగట్ల సురేందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ముద్దా బిక్షం, మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాజ్యాంగంపట్ల గౌరవం లేదని, రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి ఆంతర్యం అమితాషా వ్యాఖ్యలతో బహిర్గతమైందన్నారు. అంబేద్కర్, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. అమితాషా వ్యాఖ్యలపై స్పందించాల్సిన ప్రధాని తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల నాయకులు కంచర్ల జమలయ్య, ఏజె రమేష్, భూక్యా శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, రేపాకులా శ్రీనివాస్, ధర్మరాజు, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, హరికృష్ణ, ఖయూమ్, ఉమర్, మోకాళ్ళ రమేష్, వీరభద్రం, వీరన్న, కుంజా కృష్ణ, రెడ్డి, లక్ష్మి, ఉప్పరబోయిన రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఉమ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## జెన్‌కోలో ఉద్యోగాలు భర్తీ చెయ్యాలి

### -సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయి 3నెలలు అవుతున్నా జరగని నియామకాలు ...
### -బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్...

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్ :**



తెలంగాణ జెన్ కో లో అసిస్టెంట్ ఇంజనీర్,కెమిస్ట్ ల నియామకాలు వెంటనే భర్తీ చెయ్యాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో జెన్ కోలో 339 అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ), 60 కెమిస్ట్ ఉద్యోగాల కోసం 2023 అక్టోబర్ లో నోటిఫికేషన్ విడుదల చేసి,మూడు సార్లు జాప్యం అనంతరం గత జూలై 14న రాత పరీక్ష నిర్వహించి,గత సెప్టెంబర్ 4వ తేదీన ఫలితాలు ప్రకటించి అనంతరం సెప్టెంబర్ 18వ తేదీ నుంచి 21వ తేది దాకా సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కూడా చేయడం జరిగిందని,అసలు దృవపత్రాలు కూడా అధికారులు తీసుకోవడం జరిగిందని అన్నారు. చాలా మంది అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు,వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు వదులుకొని ఆయా సంస్థల నుండి నిరభ్యంతర పత్రాలు కూడా సమర్పించారని తెలిపారు. నియామక ప్రక్రియ వెను వెంటనే జరగాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యంతో మూడు నెలలుగా అభ్యర్థులు విద్యుత్ సౌధ తో పాటు సచివాలయం చుట్టూ తిరుగుతూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పుడిపుడే కొత్త యూనిట్లలో విద్యుత్ ఉత్పదన ప్రక్రియ కూడా ప్రారంభమైందని కొత్తగా ఉద్యోగుల అవసరం ఉండగా నియామక ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అభ్యర్థులు ఇప్పటికీ జెన్ కో సీఎండీ ని ఐదు సార్లు,ఉప ముఖ్యమంత్రిని మూడుసార్లు కలిసినా ప్రయోజనం లేదని విచారణ వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/డిసెంబర్ -30(అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో యథావిధిగా రైతు భరోసా అమలు చేయాలని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సురేందర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఎకరానికి రు 15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో..రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం భూమి పట్ట ఉన్న ప్రతి రైతుకు 5 వేల రైతు బంధు పేరిట అమలు చేశారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు భరోసా ఎకరాకు 7,500 రూపాయలు ఇస్తామని ప్రకటించి, వానాకాలం, యాసంగి సీజన్లకు నేటికి అసలు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో..రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యాసంగి సీజన్ ప్రారంభమై నాట్లు వేస్తున్న తరుణంలో వెంటనే రెండు సీజన్లకు కలిపి ఒకే విడతలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్నికల హామీలలో ప్రకటించిన విధంగా ఎకరానికి 7500 రూపాయల చొప్పున రెండు సీజన్లకు కలిపి ఎకరానికి 15 వేల రూపాయలు భూమి పట్టా ఉన్న ప్రతి రైతుకు వెంటనే అకౌంట్ లో రైతు భరోసా నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఓట్ల కోసం ఇచ్చిన హామీలన్నీ - ఎలాంటి మోసం చేయకుండా అమలు చేయాలనీ ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన హామీలైన - రుణమాఫీ పతకంలో 2 లక్షల పైన ఉన్న వారి రైతుల రుణమాఫీ చేయలని రైతుబంధును తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ ఇచ్చిన విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రతి రైతుకు ఆంక్షలు లేకుండా, రైతు భరోసా, ను ఎకరానికి 15 వేల రూపాయలను ఇవ్వాలని కోరారు. మోసపురిత హామీలు ఇచ్చి కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు ఈ సమావేశం లో పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోడె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## గోపా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలము గూడెం జెడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవతరగతి విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పదోవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గౌడ రాష్ట్ర ఈసీ మెంబెర్ ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు కదిరే పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణి చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువే అన్నిటికీ మూలమని, చదువు కోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థితిని పొందవచ్చు అని, చదువు సంస్కారాన్ని, జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని, గమ్యం చేరడానికి సులువైన మార్గమనిన్నారు.విద్యార్థులు ఈ మెటీరియల్ వినియోగించుకుని మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి, మంచి మార్కులతో పాస్ అయి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లోఅక్క పెల్లి లక్ష్మీపతి గౌడ్ దేవరాజ్ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పోతుగల్ మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల కు సీసీ కెమెరాల వితరణ

### - హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు ఉపాధ్యాయులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )**

భవిష్యత్తులో ఎలాంటి దుర్ఘటనలు కాకూడదనే సదుద్దేశంతో యువత ఒక నవాయుగానికి నాంది పలుకుతు మొదటి అడుగులు వేస్తూ ఒక మంచి కార్యానికి శ్రీకారం చుట్టింది.. భవిష్యత్తు తరాలకు ప్రతీకగా ధైవంలాగ భావించే స్కూలు క్రీడాప్రాంగణంలో ఎలాంటి ఆస్తుల ధ్వంసం కాకూడదని, అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా విద్యార్థుల రక్షణ నిమిత్తం స్కూల్లో సి సి కెమెరా లు అందించి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు సోమవారం ముస్తాబాద్ మండలం పోతు గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోత్గల్ లో సెలవు దినాలలో రాత్రి సమయాలలో జరుగుతున్న దొంగతనాలు, పాఠశాలకు సంబంధించిన వస్తువులు ధ్వంసం చేయడం, మద్యం సేవించడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధా కిషన్ రావు అభ్యర్థన మేరకు పోతుగల్ గ్రామంలోని మైసమ్మ యూత్ సభ్యులు దాదాపు రు 20 వేల రూపాయల విలువైన సీసీ కెమెరాలు పాఠశాల కు వితరణ చేశారు ఇకనుంచి పాఠశాలలో, పాఠశాల ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు చోటు ఇవ్వకుండా భద్రత ఏర్పాట్లు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు తామంతా కలిసి పాఠశాలకు సీసీ కెమెరాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని అన్నారు. విద్యార్థులు భద్రంగా ఉంచుకోవాలని, మంచి ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు. ఇంకా సి సి కెమెరా లు అవసరం ఉన్నాయి అని ఇంకా దాతలు ముందుకు వచ్చి అందచేయాలని కోరారు. అనంతరం పాఠశాలకు సీసీ కెమెరాలు ఇచ్చిన పోచమ్మ యూత్ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోల క్రిష్ణ, కిట్టు,వరి వెంకటేష్, రాకేష్, గణేష్, సాయి, ప్రశాంత్, సందేశ్, సాయి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి -వామపక్షాల డిమాండ్






**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖనిలో ఎమపక్షాల దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు ర్యాలీగా వచ్చి మున్సిపల్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.భారత రాజ్యాంగ నిర్మాత నిమ్న కులాల ఆశాజ్యోతి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ పేదల బతుకులు మారడానికి హక్కులు కల్పించడానికి అనేక ప్రజాస్వామ్య విలువలను ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించి భారత ప్రజలకి దిక్సూచిలా తన స్వరంతో పేదలకు అండగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ దేవుడికి మొక్కిన పుణ్యముంటది అంబేద్కర్ కి మొక్కటం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యానాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోసోమవారం రోజున దేశవ్యాప్త పిలుపులో భాగంగా గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలోలిసిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై.యాకయ్యలిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తో కల రమేష్‌లి, లిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఐ క్రిష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి కే విశ్వనాథ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ మీద వ్యతిరేకతతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నది దాని కుట్రలో భాగంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరిచే విధంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడాడు. ఒక్క క్షణం కూడా కేంద్ర మంత్రి పదవిలో ఉండే అర్హత అమిత్ షా కి లేదు. తక్షణమే బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకొని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో వామపక్షాల నేతలు వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి, ఈదునూరి నరేష్, తూళ్ళ శంకర్, ఎల్ భీమయ్య, ఏ. మహేశ్వరి, ఇనుగాల రాజేశ్వర్, ఈ.రాజేందర్, దామక లచ్చన్న, బిక్షపతి, నర్సయ్య,శివ,సతీష్,రాజయ్య, సమీర్, శ్రీనివాస్,దీప,సుజాత,మహేశ్వరి,వాణి, అంజలి,కలువల రాయమల్లు, ప్రసాద్, గుండేటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ సీఐటీయూ ( గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ) నూతన కమిటీ ఎన్నిక





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ - నూతన కమిటీ ని యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు గా జెల్లీ లక్ష్మణ్, అధ్యక్షులు గా లోకిని శ్రీనివాస్ - ఉపాధ్యక్షులు గా భిక్షపతి , దేవయ్య , స్వరూప, కార్యదర్శి గా పల్నాటి బాబు -సహాయ కార్యదర్శులుగా కొల్లూరి రాములు , మెరుగు లక్ష్మి - కోశాధికారి గా లక్కిగారి రమేష్,కమిటీ సభ్యులు గా పొన్నాల బాబు,నరేష్,బుచ్చవ్వ,మల్లవ్వ,బూమవ్వ, దేవయ్య,బాలమణి,రాజవ్వ,రాజు, సుధాకర్ లను నూతన మండల కమిటీ గా ఎన్నుకున్నారు మండలంలో నెలకొన్న అసంఘటిత రంగ కార్మికుల పరిష్కారం కోసం నూతన కమిటీ పోరాటాలు ఉధృతం చేయడం. పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చడానికి ముందుంటామని తెలిపారు తమ నియమానికి సహకరించిన అందరికి ధన్యవాదలు తెలిపారు

## ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-30 అక్షరం న్యూస్**

జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు ధీరజ్ రావు కు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. రామగుండం నగరానికి చెందిన ధీరజ్ రావు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 43 వేల 300 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్ము రోజు శ్రీనివాస్, పేట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్, డి రమేష్ ,ధీరజ్ రావు తల్లిదండ్రులు ,తదితరులు పాల్గోన్నారు.

### నిరుపేద కుటుంబానికి

## అండగా ముస్తాబాద్ పోచమ్మ యూత్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -30(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏస్సీ కాలనీ లో ఇటీవల పర్స రాజు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ముస్తాబాద్ పోచమ్మ యూత్ సభ్యులు పరామర్శించారు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేశారు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు . ఇంకెవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని పోచమ్మ యూత్ సభ్యులు కోరారు . ఇంకా ఎవరైనా నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లు ఉంటే పోచమ్మ యూత్ సభ్యులకు తెలియజేస్తే అలాంటి కుటుంబాలకు ముందుకు వచ్చి సాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులు ముందంజ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి కి సంబందించిన ఈ ఏడాది శాంతి భద్రతల వివరాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ వివరించారు. సోమవారం కమిషనరేట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితరులు అంశాల పై మాట్లాడడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్., మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి ఏం రమేష్. రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్ రావు,ఆర్ ఐ లు దామోదర్, మల్లేష్ పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 30.**

అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి,సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం వామపక్ష పార్టీలు సిపిఎం సిపిఐ న్యూ డెమోక్రసీ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను హెూం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ధర్నా నిరసన కార్యక్రమం సిపిఐ పార్టీ అజయ్ సారధి, సిపిఎం పార్టీ సమ్మెటరాజమౌళి. సిపిఐ ఎంఎల్ గుజ్జు దేవేందర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పైండ్ల యాకయ్యల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో భాజపా ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత పై వ్యంగంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. భాజపా మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్ సాక్షిగా బయటపడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం పార్లమెంటు ప్రతిష్టను అగౌరవపరచడం రాజ్యాంగ విలువలను అవమానించడమే అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావుని అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ఆదాని కుంభకోణాలు బయటపడకుండా ఉండేందుకు జమిలీ ఎన్నికలు అని కొత్త ఎజెండాను దేశ ప్రజలను దరిద్రంలోకి దిగజార్చే ప్రయత్నంలో భాగమే జమిలీ ఎన్నికలు అన్నారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంటు సమావేశాల సమయం వృధా చేయడం సరైనది కాదన్నారు. యావత్ భారత ప్రజలను అవమానపరిచే విధంగా అంబేద్కర్ను అవమానపరిచే వాక్యాలపై అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. బానోతు సీతారాం నాయక్ పెరుగు కుమార్ రేష్పల్లి నవీన్. హలావత్ లింగన్న. సామ పాపయ్య. దుడ్డేల రామ్మూర్తి. చింతకుంట్ల వెంకన్న. బీరవెల్లి రవి. బండపల్లి వెంకటేశ్వర్లు. రావుల రాజు. చాగంటి భాగ్యమ్మ. చీపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. దేవత హేమ నాయక్. నక్క సైదులు. బానోతు వెంకన్న. బట్టు చైతన్య. తెల బోయిన లక్ష్మణ్. పర్వత కోటేష్. తదితరులు పాల్గొన్నారు.

# స్కామ్ కాల్స్‌కు ఏఐతో చెక్.. ట్రూకాలర్ కొత్త ఫీచర్




గుర్తు తెలీని నంబర్ నుంచి ఫోన్.. కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి వ్యక్తి కంగారుగా మాట్లాడుతూ.. 'నేను ప్రమాదంలో చిక్కుకున్నా.నా ఫోన్ పోయింది. అత్యవసరంగా డబ్బు కావాలి' అంటూ ప్రాణ స్నేహితుడి వాయిస్. ఆ మాటలు విని క్షణం కూడా ఆలోచించకుండా ఆ నంబర్‌కు డబ్బులు పంపేస్తుంటారు. వాస్తవానికి ఇదో కొత్త తరహా స్కామ్. ఇటీవల కాలంలో ఏఐ సాయంతో వ్యక్తుల వాయిస్‌ను క్లోన్ చేసి సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారు. మోసపోయిన విషయం బాధితులకు కూడా కొన్నిసార్లు ఆలస్యంగా తెలుస్తుంది. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు ట్రూకాలర్ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఏఐ సాయంతో ఏఐ స్కామ్ కాల్స్‌ను గుర్తించేందుకు కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది.ఏదైనా కాల్ వచ్చినప్పుడు ఆ వాయిస్ ఏఐ సాయంతో జనరేట్ చేసినదా? కాదా? అనేది కొన్ని క్షణాల్లో ట్రూకాలర్ ఈ ఫీచర్ చెప్పేస్తుంది. అందుకోసం కొన్ని క్షణాల పాటు ఆ వాయిస్‌ను రికార్డు చేసి అనలైజ్ చేస్తుంది. ఇందుకోసం తమ సొంత ఏఐ మోడల్‌ను వినియోగించినట్లు ట్రూకాలర్ తెలిపింది. సోషల్‌మీడియాలోని వీడియోలతో పాటు కొందరు వ్యక్తుల వాయిస్‌ను ఉపయోగించినట్టు ట్రూకాలర్ తెలిపింది.ఏఐ స్కామ్ కాల్స్‌ను గుర్తిచేందుకు ట్రూకాలర్‌ను డిఫాల్ట్ కాలర్ యాప్‌గా సెట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆపై ఏదైనా అనుమానాస్పద కాల్ వస్తే స్టార్ట్ డిటెక్షన్‌పై క్లిక్ చేస్తే కాల్‌ను రికార్డు చేసికొన్ని క్షణాల్లో దాన్ని అనలైజ్ చేస్తుంది. ఫలితాన్ని నోటిఫికేషన్ రూపంలో తెలియజేస్తుంది. తొలుత అమెరికాలోని ఆండ్రాయిడ్ ప్రీమియం యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకురానున్నట్లు కంపెనీ తెలిపింది. రాబోయే నెలల్లో భారత్ సహా ఇతర మార్కెట్లకు ఈ సదుపాయం తీసుకొస్తామని కంపెనీ తెలిపింది.

## రికార్డుల్ని బద్దలు కొట్టిన జియో సినిమా.. ఐపీఎల్‌కు 62కోట్ల వ్యూస్!

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో సినిమా ఐపీఎల్ ప్రసారాల్లో సరికొత్త రికార్డులను నెలకొల్పింది.ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2024 సీజన్‌లో జియో సినిమా వేదికగా మ్యాచ్ వీక్షించిన వారి సంఖ్య 62 కోట్లకు చేరింది. గతేడాదిలో నమోదైన సంఖ్యతో పోలిస్తే ఈ ఏడాది 53శాతం పెరిగింది. తాజా సీజన్‌లో 35,000 కోట్ల నిమిషాల వాచ్‌టైంను నమోదు చేసింది.ఐపీఎల్ సీజన్ మొదటి రోజున జరిగిన మ్యాచ్‌ను 11.3 కోట్ల మంది వీక్షించారు. గతేడాది మొదటి రోజు వ్యూయర్‌షిప్‌తో పోలిస్తే 51శాతం వృద్ధి చెందింది. వీక్షకులు సెషన్‌కు సగటున 75 నిమిషాలు వెచ్చించారు. గతేడాదిలో ఈ సెషన్ సమయం 60 నిమిషాలుగా ఉంది. జియో సినిమా తన వీడియో క్వాలిటీని పెంచింది. 4కె వీడియో క్వాలిటీ, మల్టీ క్యామ్ ఆప్షన్స్, 12భాషల్లో ఫీడ్, వంటి సదుపాయాలు తీసుకురావడం కూడా వ్యూయర్‌షిప్‌ను పెంచడంలో సాయపడ్డాయి.2024 పారిస్ ఒలింపిక్స్‌ను తన వేదిక ద్వారా వీక్షించే సదుపాయాన్ని అందించాలని జియో సినిమా ప్లాన్ చేస్తోంది. గంట కొద్దీ లైవ్, ఆన్- డిమాండ్ కంటెంట్‌ను ఇవ్వాలని చూస్తోంది. 2024 జులై 26న ఒలింపిక్స్ ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 11న ముగింపు వేడుకలు జరగనున్నాయి.







'అమ్మా! ఓ కథ చెప్పవూ...' అంటూ గారాలుపోయిన జ్ఞాపకాలేవో చుట్టుముడతాయేమో! పేదరాశి పెద్దమ్మ కథల్లోని నీతిసారమేదో గుర్తుకొస్తుందేమో! మాయల ఫకీరు ప్రాణరహస్యం మాటేదో మదిలో మెదులుతుందేమో!- కారణం ఏదైతేనేం 'ఆప్'లో కథలు వింటూ కునుకుతీసేవాళ్ల సంఖ్య పెరుగుతోందిప్పుడు.సంగీతం, ధ్యానం, ప్రకృతి సవ్వడులతో నిద్ర తెప్పించే ఆప్‌లు ఇదివరకే ఉన్నాయి. వాటికి కథల్నీ జోడిస్తూ కొత్త అనుభూతుల్ని పంచేవి ఇప్పుడొస్తున్నాయి... కొత్త ఊహాలోకాల్లోకి తీసుకెళ్ళి జోకొడుతున్నాయి!రాకేశ్‌ని ఈ మధ్యే ఓ కొత్త ప్రాజెక్టుకోసం టీమ్ లీడ్‌గా ఎన్నుకున్నారు. హోదా పెరిగిందన్న ఆనందం, తానేమిటో నిరూపించుకోవాలన్న ఉత్సాహం, కొత్త సవాళ్ళ సంక్షోభం- వెరసి అతనిలో ఒత్తిడిగా మారాయి. రాత్రి పదకొండుకల్లా నిద్రకి ఉపక్రమించినా- ఆలోచనల రొదతో 12 వరకూ కునుకు పట్టేది కాదు. మధ్యలో ఏ నాలుగ్గంటలకో మెలకువ వచ్చి- ఆపై నిద్రరాక ఇబ్బందిపడేవాడు. మళ్ళీ ఎప్పటికో నిద్రపట్టి, తొమ్మిదిన్నరకి మెలకువ వచ్చి, టిఫిన్ తినడానికి టైమ్‌లేక ఆఫీసుకెళ్ళేవాడు. రోజూ ఇదే వరసగా మారి- అతనికి పేగు అల్సర్ ఏర్పడింది. డాక్టర్లు అల్సర్‌కి చికిత్స ఇస్తున్నారు కానీ- నిద్రలేమికి మందులు వద్దన్నారు. ధ్యానంలాంటివి ప్రయత్నించమన్నారు. అందుకోసం ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా అతనికి 'నీంద్' ఆప్ కనిపించింది. చిన్నప్పుడు తాతయ్య చెప్పిన పరమానందయ్య శిష్యుల కథలూ, పదో తరగతిలో చదివిన 'బారిష్టర్ పార్వతీశం' నవలా భాగాలూ- వంటివాటితో నిద్రతెప్పిస్తామన్న వాళ్ళ హామీలు చూసి ఆశ్చర్యపోయాడు. డౌన్‌లోడ్ చేసుకున్నాడు. మొదటిరోజు 15 నిమిషాల 'పరమానందయ్య...' కథ పూర్తవ్వకముందే నిద్రలోకి జారుకున్నాడు. ఉదయం ఏడుకి మెలకువ వస్తే-హాయిగా ఫీలయ్యాడు. అలా మరో వారంలోనే గాఢనిద్రకి దగ్గరకాగలిగాడు.కోట్లలోనే...రాకేశ్ వాడిన 'నీంద్' ఒక్కటే కాదు... ప్రపంచవ్యాప్తంగా కథలతో నిద్రతెప్పించే ఆప్‌లు ఎన్నో పుట్టుకొస్తున్నాయిప్పుడు. వీటి మార్కెట్ విలువ ఈ ఏడాదికి సుమారు తొమ్మిదివేల కోట్ల రూపాయలు. 2031 నాటికల్లా అది సుమారు 22 వేల కోట్ల రూపాయలకి చేరొచ్చని అంచనా వేస్తున్నారు. చదువూ, కెరీర్, మానవ సంబంధాలు, జీవన శైలి, వినోద మాధ్యమాలు- కారణం ఏదైనా సరే నేటి ఆధునిక మానవుని నిద్ర తగ్గింది. కొత్తగా వీటికి కరోనా ప్రభావం కూడా తోడైంది. కొవిడ్ బాధితుల్లో 40 శాతం మందికి ఈ సమస్య ఉందని చెబుతున్నారు. 'నీంద్' ఆప్ సృష్టికర్త సురభి జైన్ కూడా వారిలో ఒకరట. కరోనా నుంచి బయటపడ్డ ఏడాదిదాకా నిద్రలేమితో బాధపడ్డ ఆమెకి 'వైసా స్లీప్' అన్న ఆప్ ఎంతో ఉపయోగపడిందట. ఈ ఆప్‌లో అమెరికాకి చెందిన మిషెల్లీ హాట్‌లింగ్ అనే 'మెడిటేషన్ ఆర్టిస్ట్' పెద్దల కోసం చెప్పే నిద్ర కథలు ఉంటాయి. ఇలాంటి ఆప్‌ని భారతీయ కథలతో ఎందుకు తీసుకురాకూడదన్న ఆలోచనతోనే సురభి నీంద్(హిందీలో నిద్ర అని అర్థం)ని రూపొందించారు. హిందీతోపాటూ తెలుగు, తమిళం, మరాఠి, ఇంగ్లిషు భాషల్లో ఉన్న ఈ నిద్ర కథల ఆప్‌కి ఇప్పుడు ఐదు లక్షలమంది చందాదారులున్నారు. ఆయా భాషల్లోని జానపద కథల్ని- స్థానిక వాయిస్ ఆర్టిస్టులతో చెప్పిస్తూ చక్కటి నాణ్యతతో నీంద్‌ని తీర్చిదిద్దుతోంది సురభి. 'అలోరా స్లీప్' అప్ కూడా ఇలాంటిదే. సుమారు 20 లక్షల డౌన్‌లోడ్‌లున్నాయి దీనికి. ఈ రెండింటికన్నా ముందే మార్కెట్‌లోకి వచ్చిన 'వైసా స్లీప్' గూగుల్ ప్లే స్టోర్‌లో 'ది బెస్ట్ ఆప్'గా గుర్తింపు పొందింది. ఇదంతా చదివి 'అసలు ఎలక్ట్రానిక్ తెరలతో నిద్ర చెడుతోందని నిపుణులు చెబుతుంటే- వీటితో నిద్రెలా పడుతుంది?' అని సందేహం రావొచ్చు. అందుకు జవాబుగా- 'నిద్రని చెడగొట్టే 'బ్లూరేస్'ని వెదజల్లని రీతిలోనే మా ఆప్‌లని రూపొందిస్తున్నాం. అందరూ చెడుచేస్తుందంటున్న సాంకేతికతని మేం మంచి కోసం వాడుతున్నాం..' అంటున్నారు వీటి సృష్టికర్తలు.ఎలా పనిచేస్తాయంటే... నిద్రలేమికి- కునుకు పట్టకపోవడం కన్నా ఆలోచనలు రొదపెట్టడమే ప్రధాన కారణం. కాబట్టి- ఈ ఆప్‌లు కథల ద్వారా మన ఆలోచనల్ని పక్కకు మళ్ళించడానికి ప్రయత్నిస్తాయి. అందుకే- క్షణక్షణం ఉత్కంఠరేపే కథలు కాకుండా ఆహ్లాదకర వర్ణనలూ, హాస్య సంభాషణలున్న ఇతివృత్తాల్ని ఈ ఆప్‌ల కోసం ఎంచుకుంటున్నారు. మంద్రంగా, నాటకీయంగా, మన పక్కన ఆత్మీయులొకరు కూర్చుని చెబుతున్నట్టే వీటిని రికార్డు చేస్తున్నారు. ముందుగా మన శరీర భాగాల్ని- ధ్యానంలోలాగా- మానసికంగా రిలాక్స్ చేయించి ఆ తర్వాత మెల్లగా కథలోకి తీసుకెళుతున్నారు. కథకుల కంఠం వినా- మన చుట్టూ అలముకునే వింత నిశ్శబ్దం(వైట్ నాయిస్), ప్రకృతి సవ్వడులు మనల్ని కొత్త లోకాల్లో విహరించేలా చేస్తాయి. అట్నుంచటు గాఢనిద్రలోకి తీసుకెళతాయి!

## ప్రపంచంలో అత్యధికంగా ఇష్టపడే మాంసం ఏదో తెలుసా! భారత్‌లో ఏది ఇష్టపడతారంటే..

ఆరోగ్యంగా ఉండాలంటే ఓన్లీ శాకాహారమే కాక కొద్ది మొత్తంలో మాంసకృత్తులతో కూడిన ఆహారం తీసుకోవడం మంచిది. శరీరానకి అన్ని రకాల విటమిన్లు, ప్రోటీన్లు పుష్కలంగా లభించాలంటే తప్పనిసరిగా మాంసాహారం కూడా తీసుకోవాలసిందే.కొన్ని ప్రాంతాల్లో వివిధ జంతువుల మాంసాన్ని ఇష్టంగా తింటారు. ఇక మన దేశంలో కోడి, గొర్రె మాంసం ఎక్కువగా తింటారు. అయితే ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా తినే జంతు మాంస ఏదో తెలిస్తే షాకవ్వుతారు. ముఖ్యంగా మన భారత్‌లో ఏం తింటారో వింటే నోట మాట రాదు. ఇంతకీ ప్రపంచవ్యాప్తంగా ఏ జంతు మాంసాన్ని అత్యధికంగా ఇష్టపడుతున్నారంటే..గత కొన్నేళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా మాంసాహార వినియోగం విపరీతంగా పెరిగింది. దీని రుచి బాగా ఎక్కువ ఉండటంతో అత్యధిక మంది వీటినే ఇష్టంగా ఆస్వాదిస్తున్నారు. అన్ని వనరులు అందుబాటులో ఉండటం కారణంగా కూడా ఈ మాంస వినియోగం ఎక్కువయ్యిందని చెప్పొచ్చు. ఇక 2017 లెక్కల ప్రకారం మాంసం వినియోగం ఏకంగా 330 మిలియన్ టన్నులు ఉంది. ప్రజల ఆదాయం పెరగడంతో పాటు ఆరోగ్యంపై స్పృహ కూడా ఎక్కువగా ఉండటంతో మాంసం వినియోగం పెరిగిందనే చెప్పొచ్చు. కొన్ని దేశాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నా.. మాంసం వినియోగం మాత్రం తగ్గడం లేదు. అయితే సంపన్న దేశాల్లో మాంసం ఎక్కువగా వినియోగిస్తుండగా, పేద దేశాల్లో వినియోగం తక్కువగానే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఏ జంతువు మాంసం ఎక్కువగా ఇష్టపడుతున్నారో గమనిస్తే..పోర్క్ మాంసానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుస్తోంది.ఒక సర్వే ప్రకారం..ప్రపంచంలో అత్యధికంగా ప్రజలు ఇష్టపడే మాంసాల్లో ఈ పోర్క్ తొలి స్థానంలో నిలవడం విశేషం. ఆ తరువాత స్థానంలో చికెన్‌ను ఎక్కువగా ఇష్టపడుతున్నట్లు వెల్లడయ్యింది. భారత్లో కూడా చికెన్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఆ తరువాత మూడో స్థానంలో గొడ్డు మాంసం ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీని ధర తక్కువగా ఉండడంతో చాలా మంది దీనికి మొగ్గు చూపిస్తున్నారు. మేకలు నాలుగో స్థానంలో ఉన్నప్పటికీ ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. ఐదో స్థానంలో టర్కీ కోడి ఉంది. దీనిని ఎక్కువగా ఉత్తర అమెరికా, మెక్సికోలో ఎక్కువగా వాడుతారు.ప్రపంచంలో బాతు మాంసం ఆరో స్థానంలో నిలిచింది. దీనిని చైనా, అమెరికాలో ఎక్కువగా వినియోగిస్తారు. ఏడో స్థానంలో గేదె మాంసం ఉంది. దీనిని ఆసియాలోని కొన్ని దేశాల్లో ఎక్కువగా తింటారు. కుందేలు మాంసం 8వ స్థానంలో నిలిచింది. దీనిని చైనా, ఉత్తర కొరియాలో ఎక్కువగా తింటారు. తొమ్మిదో స్థానంలో జింక ఉండగా..జపాన్ లో ఈ మాంసాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు.కాగా, అత్యంత తక్కువ మాంసం వినియోగిస్తున్న దేశంగా భారత్ నిలవడం విశేషం. ఇక్కడ మాంసాహారం కంటే శాఖాహారానికే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. మరో సర్వే ప్రకారం మూడింటరెండు వంతుల మాంసాహారం వినియోగిస్తున్నారని తేలినా.. సగటు వినియోగంతో పోలిస్తే తక్కువగానే ఉంది. ఎందుకంటే ఇక్కడ ఆధ్యాత్మిక భావాలు, సంప్రదాయాలు పట్టింపులు ఎక్కువగా ఉండడం వల్ల అంత తొందరగా మాంసాహారం జోలికి వెళ్లరు.





## పైనాపిల్ మంచిదని తినేస్తున్నారా? అతిగా తింటే సమస్యలు తప్పవు!

పైనాపిల్ అంటే అందరూ ఇష్టంగా తినరు. ఎందుకంటే అది తినంగానే నోటిలో ఏదో దురదగా అనిపిస్తుంది. కాస్త పులుపు, తీపి కలయికతో కూడిన ఒక విధమైన రుచితో ఉంటుంది.ప్రపంచవ్యాప్తంగా ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ వంటి మూడు దేశాలు ప్రముఖంగా ఈ పండుని ఉత్పత్తి చేస్తాయి. దీన్ని సలాడ్‌లు, కాక్ టెయిల్ లేదా డిజార్ట్‌ల రూపంలో చాలామంది తీసుకంటుంటారు. అయితే ఈ పండుని తీసుకోవడం వల్ల చాలా రకాల వ్యాధులకు చెక్‌పెట్టడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని తీసుకోవడం ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అలానే అతిగా తింటే అంతే స్థాయిలో సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు.పైనాపిల్ తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో న్యూట్రిషన్ అండ్ మెటబాలిజం జర్నల్‌లో ప్రచురితమయ్యింది. ఇది అందించే ప్రయోజనాలను చూసి నిపుణులే ఆశ్చర్యపోయారు. పైగా బరువువ తగ్గాలనే వారికి ఈ పండు గొప్ప వరమని చెబుతున్నారు. అదేసయంలో దీన్ని అధికంగా తీసుకుంటే జరిగే పరిణామాలను కూడా సవివరంగా వెల్లడించారు. అవేంటంటే..?కలిగే ప్రయోజనాలు..అతిగా తీసుకుంటే తలెత్తే పరిణామాలు.. గమనిక: ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే ఈ కథనం ఇవ్వడం జరిగింది. మీ ఆహారంలో భాగం చేసుకోవాలనుకుంటే మాత్రం నిపుణులు లేదా ప్రముఖ డైటీషియన్లను సంప్రదించి తీసుకోవడం మంచిది.

## క్రాబ్స్‌తో కేక్ పాపర్స్.. ఇలా ఎప్పుడైనా ట్రై చేశారా?

**తయారీకి కావల్సినవి:**

పీతల గుజ్జు – అరకేజీబీ బటర్ – రెండు టేబుల్ స్పూన్లు, స్ప్రింగ్ ఆనియన్ తరుగు – పావు కప్పుబీ ఎర్రక్యాప్సికం తరుగు – రెండు టేబుల్ స్పూన్లు, సెలెరీ తరుగు – రెండు టేబుల్ స్పూన్లుబీ కోషర్ సాల్ట్ – రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు – టేబుల్ స్పూనుబీ గుడ్డు – ఒకటిబీ సోయా సాస్ – పావు టీస్పూను, మయనైజ్ – పావు కప్పుబీ ఆవ పొడి – పావు టీస్పూనుబీ మిరియాల పొడి – పావు టీస్పూను, బ్రెడ్ క్రంప్స్ – ఒకటింబావు కప్పులుబీ నూనె – ఒకటిన్నర కప్పులు.స్పైసీడిప్: మయనైజ్ – అరకప్పుబీ నిమ్మరసం – టేబుల్ స్పూను, వెల్లుల్లి రెబ్బ – పెద్దది ఒకటి(సన్నగా తర గాలి)బీ చిల్లీ సాస్ – టీస్పూను.

**తయారీ విధానమిలా:**

బాణలిలో బటర్ వేసి, కరిగిన తరువాత.. స్ప్రింగ్ ఆనియన్ , క్యాప్సికం, సెలెరీ తరుగు వేసి వేయించాలి ముక్కలన్నీ మెత్తబడిన తరువాత పీతల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి వేయించాలి ఇది వేగుతుండగానే.. ఒక గిన్నెలో గుడ్డు సొన, సోయా సాస్, మయనైజ్, ఆవపొడి, మిరియాల పొ డి వేసి కలుపుకోవాలి కలిపిన వెంటనే వేగుతున్న పీతల గుజుజపెన ఈ మిశ్రమాన్ని వేసి ఐదు నిమిషాలు మగ్గనిచ్చి దించేయాలి. చల్లారాక మీడియం సైజు బాల్స్‌లా చుట్టుకోవాలి. బాల్స్ అన్నీ తయారయ్యాక.. బ్రెడ్ క్రంప్స్‌లో ముంచి కోటింగ్‌లా పట్టించి రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి అరగంట తరువాత నూనెలో గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు ఫ్రై చేస్తే క్రాబ్ కేక్ పాపర్స్ రెడీ స్పైసీడిప్ కోసం తీసుకున్న పదార్థాలను గిన్నెలో వేసి కలిపి.. వేడివేడి క్రాబ్ కేక్ పాపర్స్‌తో సర్వ్ చేసుకోవాలి.



## విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు పంపిణీ..




ఖమ్మం /వైరా డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు తో పాటుగా విద్యార్థుల ను వివిధ రంగాల్లో తీర్చిదిద్దే విధంగా విశిష్ట ఫౌండేషన్ సహకరిస్తుందని ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం లీలా లాస్య, రామ్, వేద, సాత్విక అన్నారు. మండలంలోని గరికపాడు ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు 20 వేల రూపాయలు విలువచేసే ఏకరూప దుస్తుల పంపిణీ చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు విద్యార్థులకు అవసరమైన వసతులు అందిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఇప్పటికే ఎనీమియా తో బాధపడుతున్న వారికి నెలవారి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని వారికోసం బ్లడ్ క్యాంప్ నిర్వహిస్తున్నామని వారు తెలియజేసినారు. ప్రధాన ఉపాధ్యాయులు దొంతె బోయిన సత్యనారాయణ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న విశిష్ట ఫౌండేషన్ వారిని మండలంలో వివిధ పాఠశాల అభ్యున్నత కోసం కృషి చేస్తున్న పెనుగొండ ఉపేంద్ర రావును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం లీలా లాస్య, రామ్, వేద, సాత్విక లయన్స్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు ఆర్య వైశ్య మండల ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు, లయన్ కట్ల సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ, కృష్ణఅర్జునరావు, కొండలరావు, రమేష్, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన మాజీ స్పీకర్ మధుసూదనా చారి....

**-జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రేగా కాంతారావు..**



భద్రాద్రికొత్తగూడెం,పినపాక, డిసెంబర్ 30(అక్షరంన్యూస్ ): మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పివీ చారి మాతృమూర్తి పోలోజు సమ్మక్క (95 )కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం వారి స్వగ్రామమైన గోపాలరావుపేటలో దశదినకర్మలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ సబాధిపతి మధుసూదనా చారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై శ్రీ "కీ"శే"పోలోజు సమ్మక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. దశదినకర్మల కార్యక్రమంలో పి.వి చారిని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన అనిపెద్ది గణపతి గుండెపోటుతో మరణించడంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వారి గృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటావని హామీ ఇచ్చారు. అనంతరం గోవిందాపురం గ్రామానికి చెందిన చాటి నరసింహారావు ఆరోగ్యంతో గత నాలుగు రోజుల క్రితం మరణించగా వారి గృహానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోలిటి భవాని శంకర్, పగడాలసతీష్ రెడ్డి, ఎం వి ఎస్ ఎస్ ఆర్ ఎస్ వర్మ, పటేల్ భద్రయ్య, పటేల్ కామేష్, చింతపంటి సత్యం, కటకం గణేస్నివాసరావు, రామవీ చారి మాతృమూర్తి పోలో సమ్మక్క (95 )కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం వారి స్వగ్రామమైన గోపాలరావుపేటలో దశదినకర్మలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ సబాధిపతి మధుసూదనా చారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై శ్రీ "కీ"శే"పోలోజు సమ్మక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దశదినకర్మల కార్యక్రమంలో పి.వి చారిని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన అనిపెద్ది గణపతి గుండెపోటుతో మరణించడంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వారి గృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటావని హామీ ఇచ్చారు. అనంతరం గోవిందాపురం గ్రామానికి చెందిన చాటి నరసింహారావు ఆరోగ్యంతో గత నాలుగు రోజుల క్రితం మరణించగా వారి గృహానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోలిటి భవాని శంకర్, పగడాలసతీష్ రెడ్డి, ఎం వి ఎస్ ఎస్ ఆర్ ఎస్ వర్మ, పటేల్ భద్రయ్య, పటేల్ కామేష్, చింతపంటి సత్యం, కటకం గణేస్ శ్రీ నీ వాసరావు, రామ

## రూ.1.60 లక్షల గోవా మద్యం పట్టివేత



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

జహీరాబాద్: అక్రమంగా గోవా నుంచి హైదరాబాద్‌కు కారులో 64 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా జహీరాబాద్ డీటీఎఫ్ టీం సభ్యులు, ఇతర ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ.1.60 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మద్యంతో పాటు ఒక కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. మరోచోట 34 బాటిళ్ళు పట్టుకున్నారు. వీటిని తరలిస్తున్న వ్యక్తి ఎక్సైజ్ పోలీసులను చూసి బాటిళ్లు అక్కడ పడేసి వదిలి పారిపోయాడని డీటీఎఫ్ సీఐ దుబ్బాక శంకర్ పేర్కొన్నారు. సీజ్ చేసిన అక్రమ మద్యాన్ని జహీరాబాద్ ఎక్సైజ్ సీఐ.శ్రీనివాస్ రెడ్డికి అప్పగించారు.

## అమిత్ షా పై రాజ్యాంగబద్ధంగానే చర్యలు తీసుకోని మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

**బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ వేణుగోపాల్ డిమాండ్ ..**



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై అంబేద్కర్ సూచించిన రాజ్యాంగబద్ధంగానే చర్యలు తీసుకోని,మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలనీ బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం అంటే సంగ్ పరివార్ నిబంధనల పుస్తకం కాదని, ఇది పూర్తిగా హిందూ దేశం కాదని లౌకిక దేశమని గుర్తుంచుకోవాలని దేవుడు అనేది ఎవరి వ్యక్తిగతం అది అందరిపై రుద్దడం సబాబు కాదు మీరు దేవుడిని అనునిత్యం ధ్యానించండి, కానీ మీరు మాట్లాడిన విధానం వ్యంగ్యం ఈ మధ్య ఫ్యాషన్ అయిపోయింది అంటూ అంబేద్కర్,అంబేద్కర్ అని ఎగతాళిగా అనడం సబబు కాదు, అది మీ అవివేకానికి నిదర్శనం అని, ఇప్పటివరకు మీరు అనుభవిస్తున్న పదవులన్నీ రాజ్యాంగబద్ధంగా వచ్చినవే మీరు భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ హోదాలో ఉన్నవారే అది గమనించాలని, అవివేకంగా మాట్లాడటం సరి కాదని, బహుజనుల ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడిన విధానం దేశప్రజలకు చాలా ఇబ్బంది కలిగించిందని, అమిత్ షా దేశ ప్రజలకు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించండి..

**తల్లాడ ఎస్సై బి. కొండలరావు**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 30 (అక్షరంన్యూస్)

రాబోయే కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించండి అని తల్లాడ ఎస్సై కొండలరావుకోరారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ తో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజల్ని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ విద్యార్థులకు ద్విచక్ర వాహనం ఇస్తే జైలుకు పంపిస్తామని ఆయన అన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైతే ఆ బాధ్యత పేరెంట్స్ దే

పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. డిసెంబర్ 31 వ తేదీ రాత్రి కొత్త సంవత్సరం మండలంలో అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వగృహంలో , కొత్త సంవత్సరం రోజున ఆనందంగా ఉండాలని, సంతోషంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని అన్నారు. కొత్త సంవత్సరం పేరు చెప్పి మితిమీరి మద్యం తాగి రోడ్ల మీదకు రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగి అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని పేర్కొన్నారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో దేశ వ్యాప్తంగా మరణించిన వారిలో యువత ఎక్కువగా ఉందన్నారు. అతిగా మద్యం సేవించి రోడ్ల మీద తిరిగే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి డీజే లు పెట్టి, అల్లరి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శనగ పంట పొలాలా పరిశీలన



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

సంగారెడ్డి: జహీరాబాద్ మండలం హోతి (బి) గ్రామంలో జాతీయ ఆహార భద్రతా పథకం కింద పంపిణీ చేసిన శనగ విత్తనాలు నాటిన పంట పొలాలను వ్యవసాయ అధికారి లావణ్య, విస్తరణ అధికారి వీరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలను కాపాడుకునే విధి విధానాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు మల్లయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

సంగారెడ్డి: జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ కైలాసగిరి శివాలయంలో పాలిమ్ కార్ సంతోష్ అవరాఎాస్్ౕయ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రజలు శివుడిని దర్శించుకొని అన్నప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి గణేష్, భక్తులు పాల్గొన్నారు.

## ఆలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు



సంగారెడ్డి / జహీరాబాద్ /ఝరాసంగం/ డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

సంగారెడ్డి: ఝరాసంగం మండల కేంద్రంలోని కేతకి సంగమేశ్వర ఆలయాన్ని జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి అభిషేక సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంజోల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

రంజోల్ 2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాఠశాలలో సోమవారము ఘనంగా జరిగింది.18 సంవత్సరాల అనంతరం ఈ కలయిక ఎంతో ఆనంద ఉత్సాహంతో విద్యార్థులు జరుపుకున్నారు. 100 మంది పూర్వం విద్యార్థి, విద్యార్థులు కలవడం విశేషం.వారు చదువుకునే సంవత్సరంలో ఉపాధ్యాయులుగా పని చేసిన వారిని ఆహ్వానించి వారిని నూతన వస్త్రాలతో సత్కరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను బహుమతులు అందించారు. ఈ ఆత్మీయ కలయిక ద్వారా రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు రూపకల్పన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం గత రెండు నెలలుగా ఆహ్వాన కృషితో కాకుండా ఇతర గ్రామాల నుండి కూడా విద్యార్థులను సమీకరించారు. వారి సహాయ సహకారాలతో అత్యంత అద్భుతంగా ఇంత వరకు ఎవరు చేయలేని రీతిలో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని సత్కరించడాన్ని ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు మొహమ్మద్ ఫరీదుద్దీన్ 3 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ...



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

దివంగతనేత మాజీ మంత్రివర్యులు మొహమ్మద్ ఫరీదుద్దీన్ 3 వ వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు కోనింటీ మాణిక్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఫరీద్ సాబ్ గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారుఅనంతరం మాట్లాడుతూ ఫరీద్ సాబ్ సేవలు చిరస్మరణీయం.ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది.రాజకీయ నేతగా ఆయన నిరంతరం ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి..ఎందరికో ఆదర్శవంతులుగా నిలిచే అలాంటి వారితో కలసి పనిచేయడం మా అందరి అదృష్టం.. ఆయన 3వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకొని వారిని మననం చేసుకుందాం అని అన్నారు..మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,పాక్స్ చైర్మన్ మాచెందర్, సీనియర్ నాయకులు గంగ్వార్ వీరారెడ్డి మాజి ఆలయ చైర్మన్ లు నీల వెంకటేశం,నర్సింహ గౌడ్,నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు బండి మోహన్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎంఐఎం నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 /అక్షరం న్యూస్

జహిరాబాద్ టౌన్: మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ వర్ధంతి సందర్భంగా వారి నివాసం వద్ద వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అయన చిత్రం పటానికి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జహీరాబాఓఎంఐఎం జనరల్ సెక్రెటరీ రఫీ ఇమ్రాన్ మొయ్యద్దీన్మాట్లాడుతూ ఫరీదుద్దీన్ జహీరాబాద్ పట్టణానికిపనిచేసిన గతన్ని గుర్తు చేసుకుని ,వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను వారి కుమారుడు తన్వీర్ ముందుకు తీసుకు వేళ్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్





**తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి**

చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 30 (అక్షరం న్యూస్ )

వార్షిక తనిఖీల్లో భాగంగా చొప్పదండి పోలీసుస్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ తనిఖీ చేశారు.

కరీంనగర్ పోలీసు కమీషనర్ తో పాటు చొప్పదండి పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీలో ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు.

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు, సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.

నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్**



చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 30 (అక్షరం న్యూస్ )

గత 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా పాఠశాల సమ్మలో పాల్గొనడం వలన విద్యార్థులకు చానా ఇబ్బంది గల పరిస్థితి ఎదుర్కొంటున్నారని పాఠశాల,హాస్టల్ కావడంతో విద్యార్థులు చదువును,భోజన వ్యవస్థ కూడా ఇబ్బంది కలుగుతుందని,కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పైన పిలిచి మాట్లాడి సానుకూల నిర్ణయం ప్రకటించాలని లేకపోతే విద్యార్థులకు వారి భవిష్యత్తు పైన దెబ్బ పడుతుందని, ఒకవైపు రానున్న రోజుల్లో పరీక్షలు ఉన్నాయి కాబట్టి ఈ సమయంలో సమ్మెలో వారు ఉండడం విద్యార్థులకు ఇబ్బంది గల పరిస్థితి కాబట్టి విద్యాశాఖ ముఖ్యమంత్రి చేతిలో ఉంది కాబట్టి పిలిచి మాట్లాడి సమస్య పరిష్కరించలే తప్ప ఈ విధంగా 20 రోజులపాటు విద్యార్థుల చదువును కోల్పోయి భోజనానికి ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటూ ఉంటే కనీసం పట్టించుకోకపోవడం బాధాకరమని చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రిన్సిపల్ స్థాయిలో ఉన్న వారికి కూడా 30 వేల రూపాయల జీతం ఉందని దాంతో వారు ఇబ్బంది పడుతున్నారని వారు చెప్తా ఉన్నారు కాబట్టి ఇది సరైన సమయం కాకున్నా మరి వాళ్ళని పిలిచి మాట్లాడితే బాగుండేదని అన్నారు. అరకొర సౌకర్యాలతో నెట్టుకు రావడం జరుగుతుందని,20 రోజులుగా విద్యార్థులు ఏం చదువుతున్నారో ఏందో ఏం తింటున్నారు అని తల్లిదండ్రులకు కూడా చాలా బాధపడుతున్నారని ఇందులో చదివే పిల్లలు తల్లి లేదా తల్లి లేని పిల్లలు లేదా పేద పిల్లలు మాత్రమే ఇలా చదువుతారని వీరిని దృష్టిలో ఉంచుకొని అయినా సరే గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఎవరికో ఒకరికి ఇన్చార్జి ఇచ్చామని వారి ద్వారా నడిపిస్తున్నామని అనుకుంటే చాలా ఇబ్బంది అవుతుందని సంవత్సరం మొదల నుంచి ఇప్పటివరకు చెప్పిన టీచర్ అందుబాటులో లేకపోతే చివరి ఎగ్జామ్ సమయంలో పదవ తరగతి విద్యార్థులకు ఎంత ఇబ్బంది అవుతుందనేది రాబోయే కాలంలో చూస్తారని హెచ్చరించారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి వెంటనే కస్తూరిబా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు లేనిపక్షంలో త్వరలోనే టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు మారం యువరాజ్,విద్యార్థి భాగం మండల అధ్యక్షుడు సిరవేణి శ్రీకాంత్,విద్యార్థి భాగం చొప్పదండి పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్,విద్యార్థి భాగం నియోజకవర్గం ఉపాధ్యక్షులు పోరండ్ల నితీష్ తదితరులు పాల్గొన్నారు

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 /అక్షరం న్యూస్

జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఘనంగా2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమము పద్మశాలి భవనంలో జరిగింది. ఈ నూతన క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కాశీనాథ్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా డాక్టర్ గిరి మరియు కపిల్ చిట్ఫండ్ మేనేజర్ నాదం పాండు పాల్గొన్నారు .జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ 800 పై చిలుకు గల పద్మశాలి కుటుంబాలు ఐక్యంగా ఉండి జహీరాబాద్ ప్రాంతంలో శాంతి సామరస్యాలు కాపాడడంలో ముందుంటారని ప్రశంసించారు చట్టంపరిధిలో పద్మశాలీలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు నూతన సంవత్సరంలో పద్మశాలి కులస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు .సభకు విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ గిరి మాట్లాడుతూ సంఘం సభ్యులను అభినందించాలి పద్మశాలి సంఘం జహీరాబాద్ పట్టణంలో ఆదర్శవంతంగా నిలిచిందన్నారు ప్రస్తుత ఈరోజుల్లో వస్తున్నటువంటి క్యాన్సర్ గుండెపోటు వంటి తదితర అనారోగ్యాలకు దూరంగా ఉండటానికి వారి అలవాట్లలో మార్పులు చేసుకొని వారు తగు జాగ్రత్తలు తీసుకొని అనారోగ్యాల పాలు కాకుండా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు

సభకు అధ్యక్షత వహించిన పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలోని మల్టీకలర్ లో 2025 క్యాలెండర్ ను ఆకర్షణీయంగా రూపొందించడం తోపాటు మన క్యాలెండర్లో విశిష్టత మన ప్రాంతంలో ముఖ్యంగా పండగలు సంకట చతుర్థి ఇతర పండుగలు పొందుపరిచి రూపొందించారు ఈ క్యాలెండర్ రూపకర్తలకు ప్రకటనదారులకు ధన్యవాదములు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కర్దాస్ మనోహర్ ,ట్రెజరర్ గడ్డం నాందేవ్ ,పద్మ రమేష్ ,కనుకుంట్ల నరసింహులు , ఒగ్గ విట్టల్,దోమల పండరి ,పల్లె తుకారం ,కొడపాక నాగరాజు ,కొండ శివరాజ్ ,మరెల్లి వెంకటయ్య , సగ్గ%శీ%విట్టల్, సగ్గం శ్రీనివాస్ ,గడ్డం పాండు ,గూడ జగన్ ,గుంజేటి విజయ్ , ఎన్నం ప్రకాష్ ,కోస్గి ప్రభు , సగ్గం విజయ్ ,గుజ్జరి రాందాస్ ,ఇంజమూరి మల్లేష్ ,పెగడ శ్రీనివాస్, గాజుల రామలింగం ,చిప్ప సత్యనారాయణ ,కొప్పెర లక్ష్మణ్ ,అప్పం శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వినోదం.. విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి

**ముల్కనూర్ ఎస్సై సాయిబాబు**

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 30(అక్షరం న్యూస్):

ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు, యువతీయువకులు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై సాయిబాబు కోరారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం మీడియాతో మాట్లాడారు. వినోదాన్ని విషాదంగా మార్చుకోవద్దని సూచించారు. రాత్రి మద్యం తాగి బైకు నడపడం, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ, తోటి వారికి ఇబ్బంది పెట్టదని కోరారు. ప్రశాంతతకు విఘాతం కలిగించవద్దన్నారు. అల్లరి మూకలను గుర్తించి, వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డీజేలు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిని సహించమన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 30 /అక్షరం న్యూస్

శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు సున్యం అమవాస్య సంధర్బంగా ఝరసంఘం లోని శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ ,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,మాజి సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్,మాజి సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి,ప్రభు పటేల్, పరమేశ్,నాయకులు వెంకట్ రెడ్డి , శశి , సోహైల్,నాగేందర్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# తాను పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా

**జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 30 /అక్షరం న్యూస్

ఝరాసంగం,తాను పుట్టిన ఊరు రుణం తీర్చుకుని ప్రజా ఆమోదం మేరకే అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఝరాసంగంలో తాను మంజూరు చేసిన రూ.20 లక్షలతో కొనసాగుతున్న షాది ఖానా నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఝరాసంగం ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ నాపై ఉండాలని ఆశించారు.అందరికీ అందుబాటులో ఉండి పనులు చేస్తున్నానని తన సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఝరాసంగంకు ఇరువైపులా రోడ్డు వెడల్పు చేయడంతో పాటు డివైడర్ నిర్మించడానికి గతంలో ఐదు కోట్ల రూపాయలు మంజూరు కాగా అదనంగా మరో కోటి రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించడం జరిగిందని గుర్తు చేశారు.రోడ్డు వెడల్పు,డివైడర్ పనులు చేపట్టినట్లయితే ఝరాసంగం రూపు రేఖలు మారుతాయని అన్నారు.అయితే ఝరాసంగం ప్రజల ఆమోదం ఉంటే తప్ప ఈ పనులు చేయబోమని ఆయన భరోసా ఇచ్చారు.షాది ఖానా నిర్మాణానికి నిధుల కొరత ఏర్పడినట్లయితే పనులు పూర్తి కావడానికి తనకు విడుదల జరిగే సీడీపీ నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.ఇప్పటికే ఝరాసంగంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి అంచలంచెలుగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేలను శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం,మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్,కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ ఏజాజ్ బాబా,ఖలీల్,బషీర్ మియా,జహీర్ సాబ్,బాబు మియా,వెంకట్ రెడ్డి,నవాజ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,కిషన్,భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ఆయన లక్ష్యం....

**ఫరీదుద్దీన్ అభిమాన సంఘం నాయకులు బి జి సందీప్‌లి**



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 30 / అక్షరం న్యూస్

అన్ని వర్గాల సంక్షేమమే ఆయన లక్ష్యంగా రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగించినటువంటి మహానేత మాజీ మంత్రి వర్యులు మహమ్మద్ ఫరీదుద్దీన్ మూడవ వర్ధంతి జరుపుకోవడం బాధగా ఉందని అభిమాన సంఘం నాయకులు బీజీ సందీప్ అన్నారు మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ మూడవ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఆయన మంత్రిగా చేసినటువంటి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు. ఎవరు ఏ సమస్య తీసుకొని ఆయన వద్దకు వెళ్లిన దాన్ని పరిష్కరించి వారిని సంతోషంగా ఇంటికి పంపించే సహృదయం ఆయనదని అన్నారు. పార్టీలకు అతీతంగా ఎల్లవేళలా జహీరాబాద్ సంక్షేమం కోసం కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ నిజాం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గోవర్ధన్ సమి నవీద్ అతిక్ మోసిన్ శివ వెంకట్ రెహమాన్ మోయిన్ అమ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలకు విద్యను దూరం చేస్తున్న ఐటీడీఏ

**సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు.**



ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:–

అధికారుల నిర్లక్ష్య ధోరణితో అడవి బిడ్డలకు విద్య దూరమౌతుందని సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సిపిఎం బృందంతో ముత్తారం పాఠశాలను సందర్శించారు.గ్రామస్తులతో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలిపాక ముత్తారం గ్రామాలలో గత మూడు నాలుగు నెలల నుంచి గిరిజన ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు లేకపోవడం ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్య ధోరణి కనబ డుతోందని అన్నారు.గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం,ఐటీడీఏ లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా మని చెప్తున్నా రెండు పాఠశాలలో సుమారు యాభై మంది విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపా ధ్యాయులను నియమించకపోవడం గిరిజన విద్యార్థుల పట్ల ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు.కలిపాక,ముత్తారం గ్రామ ప్రజలు ఏస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు విష యాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ప్పటికీ పట్టించుకోవడంలేదన్నారు.పాఠశాల మూతపడటంతో విద్యకు దూరమై గ్రామాలలోని పంట పొలాలకు,చెరువులు,కుంటలకు వెళుతు న్నార న్నారు.బాల కార్మికులుగా మారుతున్నా రన్నారు. విద్యార్థులకు ఏదైనా జరిగితే ప్రభు త్వమే బాధ్యత వహించాలని అన్నారు.ఇప్ప టికైనా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియ మించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీక రించి సిపియం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.పార్టీ మండల కమిటీ సభ్యులు పర్శిక రాంబాబు,ఇర్ప శీను గ్రామ స్తులు బాడిస కన్నయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి మిస్సింగ్ కేసును చేధించిన పోలీసులు

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 30(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన భైరవేని వంశీ అనే బాలుడు తప్పిపోయినట్లు తండ్రి సతీష్ పిర్యాదుతో ములుకనూరు ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గత వారం క్రితం పిర్యాదు అందగా విచారణ జరిపి బాలుడిని గుర్తించినట్లు చెప్పారు. బాలుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు వద్దకు పంపించే ప్రయత్నం చేయగా, అతను వారి వద్దకు వెళ్లేందుకు సుముఖత చూపడం లేదని తెలిపారు. కాగా బాల సంరక్షణ కేంద్రానికి కౌన్సెలింగ్ నిమిత్తం సోమవారం పంపినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే రీ వెరిఫికేషన్‌లో పాల్గొన్న కమిషనర్ శరత్ చంద్ర



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 30/ అక్షరం న్యూస్: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్ చంద్ర అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని 10 వ డివిజన్ లో వినాయక్ నగర్ కాలనీ, 16 వ డివిజన్ లో లక్ష్మీనగర్, 5 వ డివిజన్ లో సాయి హర్షకాలనీలోని కమీషనర్ సర్వే రీ వెరిఫికేషన్ చేశారు. దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి స్వయంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో సర్వేను ఎంతో పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ నరేందర్ రెడ్డి, పూర్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకటో వార్డులో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ కు వినతిపత్రం ఇచ్చిన కాలనీవాసులు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 30/ అక్షరం న్యూస్: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు రంగారెడ్డి కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, ఇతర కాలనీలో డ్రైనేజీ, రోడ్డు సమస్యల గురించి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని కలిసి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి సమస్యలను తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తూ వస్తున్నామని వెల్లడించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు.

# ప్రహరీ నిర్మాణం లేక కబ్జాలకు గురైన బడి స్థలం..!





సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 30 /అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గుంజేటి గ్రామంలో విద్యార్థునులకు సౌకర్యవంతమైన నూతన పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు అప్పటి ప్రభుత్వం దృష్టిసారించింది. నూతనంగా.. నిర్మించిన అదనపు గది పాఠశాల భవనాన్ని" ఆగస్టు, 04,1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి (ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అధినేత) కే.చంద్రశేఖర రావు, నాటి ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రాథమికోన్నత పాఠశాలను ప్రారంభించారు. నిర్మాణం చేపట్టి పాతిక సంవత్సరాల పై పడటంతో భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. విష సర్పాలు, అసంఘిక కార్యక్రమాలకు శిథిల భవనం కేంద్రంగా మారింది. శీతల భవనాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమార్కులు పాఠశాల స్థలాన్ని దర్జాగా కబ్జాకు పాల్పడుతున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడు తరగతులకు గాను కేవలం 45 గురు విద్యార్థులు మాత్రమే పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఒక ప్రధానోపాధ్యాయుడితో పాటు మరో ఉపాధ్యాయుడు నిర్వహిస్తున్నారు. రూ: లక్షలు వెచ్చించి నూతన భవన నిర్మాణం చేపట్టిన సమీపంలో గల శిథిల భవనంతో నూతన పాఠశాల ఆవరణ అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారడంతో వందల సంఖ్యలో ఉన్న విద్యార్థునులు ఏటేటా పదుల సంఖ్యలకు తగ్గుముఖం పడుతోంది.

## భవనాన్ని తొలగించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలి: ఉల్గరి డేవిడ్,బాలకృష్ణ గ్రామ యువకులు

పాతిక సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా మారింది. కొందరు పాఠశాల స్థలాన్ని ఆక్రమణలకు పాల్పడుతున్నారు. శీతల భవనాన్ని తొలగించి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలి. పాఠశాల ఆవరణలో గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలి.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- శాంతిభద్రతలకువిఘాతంకలిగిస్తేకఠిన చర్యలు
- డీజేలుఅధికశబ్దంవచ్చేబాక్సులు వినియోగిస్తేఉపేక్షించేదిలేదు
- బహిరంగప్రదేశాల్లోప్రభుత్వస్థలాల్లోమద్యం సేవిస్తేకేసులుపెడతాం
- మండలవ్యాప్తంగానేడువిస్తృతంగాడ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలుఉంటాయి
- సంతోషాలనడుమనూతనసంవత్సర వేడుకలునిర్వహించుకుందాం
- ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ: బొజ్జ మహేష్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 30/అక్షరంన్యూస్:సంతోషాలనడుమ ఆనందం గా నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ బొజ్జ మహేష్ మండల ప్రజల కు సూచించారు సోమవారం పత్రికా ప్రకట నవిడుదల చేస్తూ ప్రజలకు సూచనలు సల హాలు ఇచ్చారు నూతన సంవత్సర వేడుక లు సమీపిస్తున్న వేళ మండల పరిధిలోని ప్రజలందరూ ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగ కుండ వేడుకలను నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చే యడంజరుగుతుందని తెలిపారునేడుమండల వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలునిర్వహించబడుతాయ ని తెలిపారు నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా బహిరంగంగాఎర్పాటు చేసే ఎ లాంటికార్యక్రమాలకైనానిర్వహకులు తప్ప నిసరిగా పోలీసుఅధికారులనుండి ముంద స్తు అనుమతులుతీసుకోవాలని అలాగే ప్ర జలకు ఇబ్బందులకు గురిచేసేవిధంగా నిబం ధనలకు విరుద్ధంగా డిజేలుఅధిక శబ్దంవ చ్చేబాక్స్ లను ఏర్పాటుచేస్తే ఉపేక్షించేదిలే దనిఅలాంటి వారిపెతప్పనిసరిగా చర్యలు తీసుకోవడంజరుగుతుందని తెలిపారు.

### పోలీసుల సూచనలు నిబంధనలు

డిసెంబర్31వతేదీనటపాసులు మైకు లు ఎక్కువసౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలాంటివారిపైకఠిన చర్య లు తీసుకోవడం జరుగుతుంది

డిసెంబర్ 31వ తేదీన మండల వ్యాప్తం గా డీజేలునిషేధం నిబంధనలకు విరుద్ధం గా వినియోగిస్తే సీజ్ చేసికేసులు నమోదు చేస్తాం మద్యంమత్తులో వాహనాలు నడపడం నేరం వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితేకేసులునమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది

ఇల్లు ప్రవేట్ ఆస్తులపై వీధిదీపాలపై రా ళు వేయడంఅద్దాలను పగలగొట్టడం మహి ళలను ఇబ్బంది పెట్టిన వారితో అసభ్యంగా ప్రవర్తించినచట్టప్రకారంకఠినచర్యలు తీసు కుంటాం

ర్యాష్ డ్రైవింగ్ బైక్ రేసింగ్ త్రిబుల్ రై డింగ్ సైలెన్సర్లనుతీసివేసివాహనాలు న డపడంశబ్దకాలుష్యం చేస్తూఇతరులను ఇబ్బందిపెడితేవారిపైచట్టప్రకారంకఠిన చర్య లు తీసుకుంటాం

న్యూఇయర్ వేడుకలలోనిషేధిత డ్రగ్స్ గంజాయివంటిమత్తుపదార్థాలు విక్రయించి న వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవ డం జరుగుతుంది

మద్యందుకాణాలనునిర్ణీత సమయం లో మూసివేయాలి మైనర్లకుమద్యం విక్రయించరాదు

బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వస్థలాల్లో మద్యంసేవిస్తే కేసులు పెడుతాం

మైనర్లువాహనాలునడుపుతూ పట్టుబడితేవారికివాహనాలుఇచ్చినవారిపైకేసులు నమోదు చేస్తామని వారివల్లఏదైనా ప్రమాదంచోటుచేసుకుంటేవారిసంరక్షకులపైన కేసులునమోదుచేస్తాం

పై అంక్షలనుఎవరైనఅతిక్రమించిన ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే 100నంబర్కుసమాచారంఇవ్వాలనితద్వారాతక్షణమేస్పందించివారిపైకఠినచర్యలు తీసుకోబడుతాయని ఈ వేడుకలను ప్రజ లుయువతతమఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతోకలిసిసంతోషకరమైనవాతావరణంలోనిర్వహించుకోవాలని సూచించారు నూతనసంవత్సరం2025లో ప్రజలందరికీ మంచికలగాలనిఆశిస్తూమండల ప్రజలకు పోలీస్ శాఖతరపున ఎస్ ఐ నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు

# గుమ్లాపూర్ శ్రీ వెంకటేశ్వర లేబర్ యూనియన్ నూతన కార్యవర్గము ఎన్నిక

**అధ్యక్షులు గా ముద్దం కుమార్ ఎన్నిక**



చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ గ్రామంలో సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర లేబర్ యూనియన్ నూతన కార్యవర్గం ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ముద్దం కుమార్,ఉపాధ్యక్షులుగా రామడుగు రాజయ్య,ప్రధాన కార్యదర్శి గా దాసరి స్వామి,సహాయ ప్రధాన కార్యదర్శి గా రామడుగు కనుకయ్య,క్యాషియర్ గా బత్తుల వెంకటి లను ఎన్నుకున్నారు. ఏజెంట్ లుగా కొలపురి హరీష్,బత్తుల హరీష్, గౌరవ సభ్యులు గా బత్తుల లక్ష్మినారాయణ లు ఉన్నారు.

# జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 30: మండలంలోని నిడిగొండ, శ్రీమన్నారయణపురం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య మాట్లాడుతూ రఘునాథపల్లి మండలంలో టిడిపి సభ్యత్వం జోరుగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోఎడ్ల మల్లేషం, ఎండి.జహంగీర్, ఉమ్మగోని నర్సయ్య, కొంగరి నర్సింగరావు, బస్తాటి తానాజీ, ల క్ష్మీనారయణ, నకీర్త సత్తయ్య, ముప్పిడి శ్రీనివాస్, మారపాక యాదగిరి, వెంకటేష్, ఆఫ్జల్, శాతర్ల రవి, బత్తిని రవిందర్, ప్రభాకర్, భూశెట్టి నాగరాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# చిత్రోదయం

## బన్నీ అరెస్టును సమర్థించిన పవన్ కళ్యాణ్

**రేవంత్‌రెడ్డి స్థానంలో ఎవరు ఉన్న అలానే చేస్తారు**



పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై తొలిసారి స్పందించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన మాట్లాడుతూ.. గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చారు. థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అనంతరం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించాల్సింది. ఈ విషయంలో మానవతా దృక్పథం లోపించనట్లైంది. ఈ ఘటన జరిగిన తర్వాత అల్లు అర్జున్ సంతాపం తెలపకున్న.. చిత్రబృందం అయిన సంతాపం తెలపాల్సింది. సీఎం రేవంత్ రెడ్డి పేరు అల్లు అర్జున్ మర్చిపోవడంతో అతడిని అరెస్ట్ చేశారు అనడం సరికాదు. బన్నీ స్థానంలో రేవంత్ ఉన్న అలాగే అరెస్ట్ చేస్తారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని.. ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలంటూ పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.

## నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన కల్కి 2898 ఏడీ చిత్రం



ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకొవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.

## లబుషేన్, స్టీవ్ స్మిత్ అసాధారణ బ్యాటింగ్

**ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్**


మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ అసాధారణ బ్యాటింగ్‌తోనే మెల్‌బోర్న్ టెస్ట్‌లో టీమిండియాను ఓడించామని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా సోమవారం ముగిసిన నాలుగో టెస్ట్‌లో ఆసీస్ 184 పరుగుల భారీ తేడాతో టీమిండియాను ఓడించింది.340 పరుగుల భారీ లక్ష్యచేధనకు బరిలోకి దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 155 పరుగులకు కుప్పకూలింది. యశస్వి జైస్వాల్(208 బంతుల్లో 8 ఫోర్లతో 84) ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ప్యాట్ కమిన్స్(3/28), స్కాట్ బోలాండ్(3/39) మూడేసి వికెట్లు తీయగా.. నాథన్ లయన్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, ట్రావిస్ హెడ్ తలో వికెట్ తీసారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో బ్యాట్‌తో పాటు బంతితో సత్తా చాటిన ప్యాట్ కమిన్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా కమిన్స్ మాట్లాడుతూ.. ఈ విజయం మరిచిపోలేనిదన్నాడు. 'ఇదో అద్భుతమైన టెస్ట్ మ్యాచ్. నేను ఆడిన టెస్ట్‌ల్లోనే ఇది అత్యుత్తమమైనది . ఐదు రోజుల పాటు జరిగిన ఈ మ్యాచ్‌కు భారీ ఎత్తున ప్రేక్షకులు హాజరవ్వడం గొప్ప విషయం. అభిమానులు భారీ సంఖ్యలో హాజరైన మ్యాచ్‌లో భాగమవ్వడం సంతోషంగా ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో మార్నస్ లబుషేన్ మమ్మల్ని గట్టెక్కించాడు.

## అల్లు అర్జున్ బెయిల్‌పై 3కు వాయిదా



సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో సినీనటుడు అల్లు అర్జున్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై అల్లు అర్జున్‌కి బెయిల్ ఇవ్వొద్దంటూ చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ రెండు పిటిషన్‌లపై నేడు విచారణ జరిగింది. అల్లు అర్జున్ తరపు లాయర్‌లు బెయిల్ మంజూరు చేయాలంటూ తమ వాదనలు ధర్మాసనంకు వినిపించారు. అయితే ఇరు పక్షల వాదానలు విన్న నాంపల్లి కోర్టు.. తీర్పును జనవరి 3కు వాయిదా వేసింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. తాజాగా ఈ రిమాండ్ ముగియడంతో అదే రోజు ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది. అయితే నాంపల్లి కోర్టు నేడు విచారణ చేపట్టి.. తీర్పును జనవరి 03కి వాయిదా వేసింది.

## ఆమెతో పనిచేస్తే మాయలో పడిపోవాల్సిందే..! : దర్శకుడు వాసన్‌బాల



'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్. ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.



# క్రీడోదయం

## నితీష్ కుమార్ రెడ్డి స్టన్నింగ్ ఫీల్డింగ్



టీమిండియా యువ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి అసాధారణ క్యాచ్ అందుకున్నాడు. చాలా దూరం పరుగెత్తి సూపర్ డైవ్‌తో బంతిని ఒడిసి పట్టుకున్నాడు. టీమిండియా యువ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి అసాధారణ క్యాచ్ అందుకున్నాడు. చాలా దూరం పరుగెత్తి సూపర్ డైవ్‌తో బంతిని ఒడిసి పట్టుకున్నాడు. ప్రస్తుతం ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. స్టన్నింగ్ క్యాచ్ అందుకున్న నితీష్ కుమార్ రెడ్డిపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. తెలుగోడి క్యాచ్.. పోలా అదిరిపోలా అంటూ కామెంట్ చేస్తున్నారు. నితీష్ కుమార్ రెడ్డి స్టన్నింగ్ క్యాచ్‌తో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. రవీంద్ర జడేజా వేసిన 105వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ తొలి బంతిని జడేజా ఆఫ్ స్టంప్ లైన్‌లో వేయగా ప్యాట్ కమిన్స్ భారీ షాట్ ఆడాడు. కానీ సరిగ్గా తాకని బంతి ఓవర్ మిడాన్ దిశగా గాల్లోకి లేచింది.కవర్స్ నుంచి పరుగెత్తుకొచ్చిన నితీష్ కుమార్ రెడ్డి సూపర్ డైవ్‌తో బంతిని అందుకున్నాడు. క్యాచ్ అందుకోవడంతో పాటు ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు.

## ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌కు బుమ్రా నామినేట్

**బుమ్రాకు ఐసీసీ అద్దిరిపోయే బహుమతి**

మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో టీమిండియా తరపున ప్రపంచ నంబర్ 1 టెస్టు బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన ప్రదర్శన చేశాడు. నిజానికి ఈ సిరీస్‌లో భారత్ తరపున నిలకడగా ఆడుతున్న ఏకైక ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా మాత్రమే. జట్టులో మరే ఆటగాడు నిలకడగా రాణించలేకపోవడంతో బుమ్రా శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరవుతోంది. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసిన బుమ్రా రెండో ఇన్నింగ్స్‌లోనూ 5 వికెట్లు పడగొట్టాడు. అయితే ఎంత ప్రయత్నించినా టీమిండియాను ఓటమి నుంచి తప్పించలేకపోయారు. అయితే మ్యాచ్‌లో ఓడిపోయిన జస్ప్రీత్ బుమ్రాకు ఐసీసీ గొప్ప శుభవార్త అందించింది. ఐసీసీ అందించే ప్రతిష్ఠాత్మక టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు జస్ప్రీత్ బుమ్రా ఎంపికయ్యారు. నిజానికి ఈ ఏడాది రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ వంటి చాలా పేలవ ప్రదర్శన చేస్తున్నారు. అదే సమయంలో జస్ప్రీత్ బుమ్రా మాత్రం ఈ ఏడాది రికార్డుల మీద రికార్డులు కొల్లగొడుతున్నాడు. ముఖ్యంగా ఈ ఏడాది టెస్టు క్రికెట్‌లో బుమ్రా ఎన్నో రికార్డులు సృష్టించాడు. ఈ కారణంగా, అతను ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌కు నామినేట్ అయ్యాడు. బుమ్రాతో పాటు ఇంగ్లండ్‌కు చెందిన జో రూట్, హ్యారీ బ్రూక్, శ్రీలంకకు చెందిన కమిందు మెండిస్ కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు రేసులో ఉన్నారు. అయితే, బుమ్రా అద్భుతమైన రికార్డు, ప్రదర్శనలను పరిగణనలోకి తీసుకుంటే, 2024 ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు మన ఆటగాడికే వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.మరోవైపు ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా జోరు కొనసాగుతోంది. ఓవైపు టీమిండియా తడబాటు కొనసాగుతున్నా.. బుమ్రా మాత్రం సెన్సేషనల్ బౌలింగ్‌తో రికార్డుల మోత మోగిస్తున్నాడు. ఇప్పటికే టెస్ట్‌ల్లో అత్యంత వేగంగా 200 వికెట్ల మైలు రాయి అందుకున్న భారత బౌలర్‌గా రికార్డ్ సాధించిన బుమ్రా.. తాజాగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. దాంతో ఈ సిరీస్‌లో ఇప్పటికే 30 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఇరు జట్లలో మరే బౌలర్ కూడా బుమ్రాకు సమీపంగా లేరు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609